# ఇంటింటికీ వెళ్లి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



16లో...

2రోజుల పాటు 202 చెక్కులు గాను రూ. 2కోట్లు విలువైన చెక్కులు పంపిణీ

తొలిరోజు 98చెక్కులు, చివరి రోజు 104 చెక్కులు పంపిణీ

తమ ఇంటికి చెక్కును ఇవ్వడం పట్ల మంత్రి పువ్వాడకు కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 16, ఫిబ్రవరి 2023 16 పేజీలు




# మండుతున్న.. ఎండలు

ఖమ్మం, ప్రభాతవార్త : వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఫిబ్రవరి మాసంలో ఎప్పుడూ ఈ రకమైన పగటి ఉష్ణోగ్రతలు చూడలేదంటున్నారు జనం. సహజంగా మహాశివ పర్వదినం ముగిసిన తరువాత క్రమక్రమంగా ఉష్ణోగ్రతలు పెరుగుతుంటాయి. ఈ సంవత్సరం మాత్రం వారం రోజులు ముందుగానే ఎండలు భగ్గుమంటున్నాయి. గత నాలుగైదు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరుగడంతో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న అనూహ్య మార్పులే దీనికి కారణమంటున్నారు. ముున్ముందు ఎండలు ఎలా ఉంటాయోనని ఇప్పటి నుండే ఆందోళన చెందుతున్నారు.

2 లో..

వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

అధిక విద్యుత్ వినియోగం

శీతల పానియాలకు డిమాండ్





2 లో..

## కేసీఆర్ నామ స్మరణ జపం కోసమే

# ఆరాటం

9 ఏళ్లుగా సాకారం కాని తెలంగాణ ప్రజల కలలు

ఇంకా 15 ఏళ్లకైనా ఉమ్మడి జిల్లా ప్రజల కాళ్లు కడుగుతారా

ప్రజా కోర్టులో మూల్యం చెల్లించక తప్పదు

సమయం సందర్భం వచ్చినప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులు శీనన్న గూటికి వస్తారు

15 నెలలు గడిచినా పరిష్కారం కాని ధరణి సమస్యలు

వైరా ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శ

వైరా, ప్రభాతవార్త

రాష్ట్రంలో కేవలం కేసీఆర్ నామ స్మరణ జపం చేయాలనే తపన, ఆరాటం తప్ప, అధికార పార్టీకి మరో ధ్యాసలేదని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. తెలంగాణ సాధించిన తొమ్మిది ఏళ్లలో ప్రజల కలలు సాకారం కాలేదని, 15 నెలలు గడుస్తున్నా ధరణి వెబ్‌సైట్‌లో నెలకొన్న వందల సంఖ్యలో సమస్యలను పరిష్కరించాలనే ధ్యాస ప్రభుత్వానికి లేకుండా పోయిందని అన్నారు. కరోనా కష్టకాలం వల్ల

## ప్రభుత్వ భూమి

# పరులపాలు?



2 లో..

పుట్టగొడుగుల్లా రూములు... వాటికి నంబర్లు... కరెంట్ మీటర్లు

వీటి వెనుక ఉన్న ఆ లేడీ బాస్ ఎవరు.?

ఒకప్పటి చెరువు... నేడు సొంత భూమిగా ఎలా మారింది.?

18వ వార్డులో ఉన్న ఆ భూమిపై పెద్దల కన్ను

మున్సిపల్ అధికారుల అలసత్వమే కారణమా.?

కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకోరల్లో చిక్కుకొని హాంఫట్ అవుతోంది. అసలు అది ప్రభుత్వ భూమి అని అధికారులకు తెలిసినా కానీ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంతో కబ్జా దారులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారు. ఒకప్పుడు చెరువు... ఇప్పుడు ఆ చెరువును చదును చేసుకొని మట్టి తోలించి దాన్ని ప్లాట్లుగా మార్చుకొని దర్జాగా వ్యాపారం చేసుకుంటున్నారు. అసలు మున్సిపాలిటీలో ఉన్న ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేయడానికి వెనుక కారణాలు... అసలు కబ్జా చేసేందుకు అనుమతి ఇస్తున్న లేడీ బాస్ ఎవరు... అధికారుల



అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు : మాచర్ల శ్రీనివాస్, పట్టణ సహాయ సీపీఐ కార్యదర్శి



16లో..

# సమీకృత మార్కెట్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

## సుకుమాలో భారీగా మావోయిస్టుల..

# లొంగుబాటు

33 మంది మావోయిస్టులు లొంగుబాటు

ముగ్గురిపై మూడు లక్షల రివార్డు

సత్ఫలితాలు ఇస్తున్న లోన్‌వర్రా కార్యక్రమం

సుకుమా జిల్లాలో ఘటన

చర్ల, ప్రభాతవార్త: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని అక్కడి ప్రభుత్వం (పోలీసులు) మావోయిస్టుల కట్టడికి పలు చర్యలు చేపడుతున్నారు. ఆదివాసీలు మావోయిస్టు ఉద్యమానికి ఆకర్షితులు కాకుండా ఉండేందుకు ఇప్పటికే ఉద్యమంలో ఉన్న వారు జనజీవన స్రవంతిలో

2 లో..



# మండుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి..)

గత మూడేళ్లుగా ఆశించిన వర్షాలు కురిశాయి. భూగర్భ నీటి మట్టం పెరిగింది. చెరువులు, బావులు నిండాయి. పలుచోట్ల వరదలు కూడా వచ్చాయి. ఈ ఏడాది కూడా ఆశించిన దానికంటే ఎక్కువగానే వర్షపాతం నమోదైంది. ఈ నేపథ్యంలో భూమిలోని తేమశాతం పెరిగిన దరిన వేసవిలో ఎండలు తక్కువగా ఉంటాయని ఆశించిన ప్రజలకు ప్రస్తుతం మండుతున్న ఎండలు చుక్కలు చూపిస్తున్నాయి. ఫిబ్రవరిలోనే ఎండలు తీవ్రమవుతాయని ఎప్పుడూ అనుకోలేదంటున్నారు. మూడు, నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్ నుండి 35 డిగ్రీ సెల్సియస్ వరకు నమోదవుతున్నట్లు సమాచారం. రాత్రి 9-10 అవగానే చలి ప్రారంభమవుతుంది. తిరిగి ఉదయం మంచు కురుస్తుంది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రత ఉంటుంది. వాతావరణ పరిస్థితులు గమనిస్తున్న జనం ఆందోళన చెందుతున్నారు. పలువురు జ్వరాల బారిన కూడా పడుతున్నారు. దగ్గు, జలుబు, తలనొప్పితో బాధపడుతున్నారు. ఆ క్రమంలో ప్రజలు మూలనున్న కూలర్లను, ఏసిలను బయటకు తీసి వాడుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో ఫ్యాన్లను సైతం వినియోగించక తప్పడం లేదు. దీంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. కూలర్లు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, ఎసిలు విరివిగా వాడుతుండడంతో ఈ నెల విద్యుత్ బిల్లులు కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయి. మధ్యాహ్నం వేళల్లో కాళ్లకు చెప్పులు లేకుండా నడుస్తుంటే కాలుతున్నాయి. ఫిబ్రవరిలోనే ఈ రకమైన పరిస్థితి చూడలేదంటున్నారు. బక్కెట్లు, గిన్నెలు, గాబుల్లో పోసి ఉంచిన నీరు సైతం వేడెక్కుతుంది. ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే మార్చి, ఏప్రిల్ మాసాల్లో ఎండ తీవ్రత ఉగ్రరూపం దాలుస్తుందని ప్రజలు భావిస్తున్నారు. మే నెలను తల్చుకుని మరింత ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా జ్యూస్ సెంటర్లను అప్పుడే ప్రారంభించారు. ఎ ండ వేడిమికి తట్టుకోలేక నిమ్మరసాలు, జ్యూస్, తాగుతున్నారు. కొబ్బరిబోండాలు, కూల్‌డ్రింక్స్‌కు గిరాకీ పెరుగుతుంది. జ్యూస్ సెంటర్లను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తున్నారు. మినరల్ వాటర్ వినియోగం కూడా పెరిగింది. చలికాలంలో అంతగా బిజినెస్ లేక మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నష్టపోయారు. ఎండ తీవ్రతల కారణంగా గిరాకీ పెరిగింది. ఈ ఏడాది వేసవిలో ఎండలు అసాధారణంగా ఉండే అవకాశం లేకపోలేదని భారత వాతావరణ సంస్థ పేర్కొంటుంది. ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడితే ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు రుతుపవనాలపై ప్రభావం కూడా చూపవచ్చని అంటున్నారు. వాతావరణంలో అనూహ్య మార్పు వల్లతో అకాల వర్షాలతో పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఈ వేసవిలో వడగాడ్పుల తీవ్రత కూడా పెరిగే అవకాశం లేకపోలేదంటున్నారు. సముద్ర జలాలు సైత ం వెచ్చబడితే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఏది ఏమైనప్పటికీ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో జరగబోయే పరిస్థితులను ఊహించుకుని జనం ఆందోళన చెందుతున్నారు.

# సుకుమాలో భారీగా మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి..)

కలిసేందుకు ఇటీవల పోలీసులు చేపట్టిన వినూత్న ప్రోగ్రాం లోన్ వర్రా కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో దండకారణ్యంలో సామాంతర పాలన సాగిస్తున్న మావోయిస్టు ఉద్యమానికి ఆటుపోట్లు ఎదురవుతున్నాయి. మావోయిస్టు ఉద్యమాన్ని అణిచివేతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగా మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన బేస్ క్యాంపుల నిర్మాణాలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ, మహారాష్ట్రపోలీసులు ఉమ్మడి ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నారు. తెలంగాణ ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమం కాస్త సన్నగిల్లిందని పోలీసులు అంటున్నారు. ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో తలదాచుకుని ఉన్నతాధికారుల మాట, మరోవక్క సరిహద్దు ఛత్తీస్‌ఘఢ్ రోజురోజుకు మావోయిస్టులపై పోలీసులు పై చేయి సాగిస్తున్నారు. ఈ క్రమంలో నిత్యం ఏదో ఒక చోట ఎదురుకాల్పులు చోటుచేసుకుంటున్నాయి. మరో అడుగు ముందుకు వేసి ఆదివాసీలు మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లకుండా వారిలో చైతన్యం తీసుకువస్తున్నారు. ఆదివాసీల కోసం అక్కడి ప్రభుత్వం(పోలీస్) లోన్ వర్రా వంటి వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అమాయక ఆదివాసీలు మావోయిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితులు కాకుండా చూడటంతోపాటు ఇప్పటికే ఉద్యమంలో ఉన్నవారిని ఇంటికి పిలిపించడం ఈ కార్యక్రమం ఉద్దేశం. మావోయిస్టు పోలీసుల మధ్య జరుగుతున్న అంతర్యుద్ధంలో ఎందరో ఆదివాసీలు అసువులు బాసారు. తాజాగా పోలీసులు చేపట్టిన లోన్ వర్రా కార్యక్రమానికి ఆదివాసీలు వడివడిగా ఆకర్షితులౌతున్నారు. తాజాగా గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లా పోలీసుల ఎదుట ముప్పై మూడు మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇందులో రూ.3లక్షల రివార్డు ఉన్న ముగ్గురు మావోయిస్టులు ఉండటం గమనార్హం. వీరందరి లొంగుబాటును గ్రామస్తుల సమక్షంలో ఏర్పాటు చేసి వీరి లొంగుబాటుకు సంబంధించిన వివరాలను సుకుమా పోలీసులు వెల్లడించారు. అనంతరం గ్రామస్తులతో ముచ్చటించి ఎవరూ ఉద్యమంలో పాల్గొనవద్దని మావోయిస్టు ఉద్యమంలో సాధించేది ఏమిలేదని ప్రాణాలు పోగొట్టుకోవద్దని గిరిజనులకు హితబోధచేసారు.

**-సందీప్‌ను తక్షణమే కోర్టులో హాజరు పరచాలి -ఆజాద్**

శబరి దళ కమాండర్‌ను సందీప్‌ను తక్షణమే కోర్టులో హాజరు పరచాలని లేదంటే రెండు రాష్ట్రాల అధికార పార్టీ నేతలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం జిల్లా - అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. పార్టీ పనిమీద వెళ్లిన శబరి దళ కమాండర్ కామ్రేడ్ సందీప్‌ను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. ఇప్పటి వరకు కామ్రేడ్ సందీప్ అరెస్టుపై పోలీసులు ఎటువంటి ప్రకటన విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. ఉద్యమ ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, సందీప్‌కు ఎటువంటి హాని తలపెట్టకుండా కోర్టులో హాజరు పరచాలన్నారు. లేదంటే బిఆర్ఎస్, వైఎస్సార్ పార్టీల నేతలకు తగిన మూల్యం తప్పదన్నారు. ఈ మేరకు ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

# కేసీఆర్ నామ స్మరణ జపం కోసమే ఆరాటం

(మొదటి పేజీ తరువాయి..)

రైతుల రుణమాఫీ చేయలేదని చెబుతున్న ప్రభుత్వం వందల కోట్ల రూపాయల నిధులతో ఒక సచివాలయం ఉండగానే మరో సచివాలయాన్ని గొప్పల కోసం నిర్మిస్తోందన్నారు. వైరాలోని వైష్ణవి మిల్క్ ఫ్యాక్టరీ సమీపం లో జాతీయ రహదారి పక్కన బుధవారం పొంగులేటి అభిమానుల వైరా నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైసర్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో పొంగులేటి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ప్రజ కలలు సాకారం కాలేదని విమర్శించారు. అధికారంలో ఉన్న నాయకులు ఈ విషయంపై ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో కేవలం కేసీఆర్ నామ స్మరణ జపం చేయాలనే తపన తప్ప ప్రజల సమస్యలపై పాలకులకు కనీస దృష్టి లేదన్నారు. ధరణి వెబ్‌సైట్ లలో గత 15 సంవత్సరాలుగా నెలకొన్న వందల సంఖ్యలోని సమస్యలను నేటి వరకు పరిష్కరించలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్లకు బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో 10 శాతమైనా ఆయా వర్గాలకు ఖర్చు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్ మూడు లక్షల కోట్లు, నాలుగు లక్షల కోట్లు అని గొప్పలు చెప్పుకోవటానికి తప్ప తెలంగాణ ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. కరోనా కారణం వల్ల రుణమాఫీ చేయలేకపోయామని చెబుతున్న పాలకులు గొప్పలు కోసం ఒక సచివాలయం ఉన్నా మరో సచివాలయాన్ని వందల కోట్లతో నిర్మిస్తున్నారని విమర్శించారు. సీతా రామ ప్రాజెక్టుకు అనుసంధానమైన రోల్లపాడు ప్రాజెక్టు వ్యయం 19 వేల కోట్ల రూపాయలు కాగా గడిచిన ఏడేళ్లలో నాబార్డు నుంచి 6 వేల కోట్ల రూపాయలు తెచ్చి పనులు చేశారని విమర్శించారు. ఈ లెక్కల ప్రకారం రాబోయే 15 సంవత్సరాలకైనా రోల్లపాడు నిర్మించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల కాళ్ల గోదావరి జలాలతో కడుగుతారా అంటూ ఎద్దేవా చేశారు. తనకు కల్లూరు మండలంలో 40 ఎకరాల మామిడి తోట ఉందని, ఆ తోటకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని విమర్శలు చేసే నాయకులకు కౌంటర్ ఇచ్చారు. తనకు కల్లూరు మండలంలో 20 ఎకరాల మామిడి తోట మాత్రమే ఉందని స్పష్టం చేశారు. తన ఆస్తులపై జనవరి రెండవ తేదీన రెవెన్యూ అధికారులతో విచారణ చేయిం ఇన అధికార పక్షానికి తనకి ఎంత పొలం ఉందో తెలియదా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వానికి గత నెల రోజులుగా విద్యుత్ సరఫరా లేక రైతులు పడుతున్న ఆవేదన తెలియదా అని ప్రశ్నించారు. విద్యుత్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ధర్నా చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సామాన్య ప్రజానీకానికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి వైద్యం అందుతుందో పాలకులకు ఆత్మ పరిశలన చేసుకోవాలన్నారు. గొప్పల కోసం నామ స్మరణ కోసం పాకులాడు తున్న పాలకులు తప్పదని హెచ్చరించారు. వైరా నియోజకవర్గంతో తనకు అవినాభావ సంబంధం ఉందని చెప్పారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కంటే వైరా నియోజకవర్గ ప్రజలతో తనకు మరింత అండదండలు ఉన్నాయన్నారు. వైరా నియోజకవర్గంలోని వందలాది మంది ప్రజా ప్రతినిధులు సమయం వచ్చినప్పుడు తప్పనప్పుడు తప్పనసరిగా శ్రీనన్న గూటికి చేరతారని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులకు తాను భరోసా ఇచ్చానని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గం నుంచి విజయబాయి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉంటుందని, శీనన్న చెల్లెలిగా ఆశీర్వదించి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, వైరా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పొంగులేటి అనుచరులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి పరులపాలు?

(మొదటి పేజీ తరువాయి..)



అండదండలు, రాజకీయ నాయకుల సపోర్టు పుష్కలంగా ఉండటం వల్లనే ఇలా ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుంటున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు ప్రగతినగర్ శ్మశానవాటిక సమీప ప్రాంతంలో ప్రభుత్వ స్థలం రెండెకరాలు ఉంది. దీన్ని అర్హులకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలనే ప్రతిపాదనలు గతంలో వచ్చాయి. కార్యాచరణ మొదలైనా శ్మశానం సమీప స్థలం కావడంతో లబ్ధిదారులు తీసుకునేందుకు ముందుకు రాలేదు. సమీపంలో ఉన్న చిన్నకుంట సైతం కాలక్రమేణా పూడుకుపోయింది. పరిసర ప్రాంతాల వారు వ్యర్థాలు, చెత్త డంప్ చేయడంతో ఇప్పుడా ప్రాంతమంతా చదునైంది. ఆ తర్వాత కొందరు ప్రజాప్రతినిధుల కన్నుపడింది. దీంతో రెండేళ్ల క్రితం రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. ప్రభుత్వ భూమిగా తేల్చి హెచ్చరిక బోర్డులు పాతించారు. కానీ ప్రజాప్రతినిధుల అండతో కొందరు వ్యక్తులు ఆ స్థలాలు తమవంటూ ఒక్కో గదితో ఆరు ఇళ్లు నిర్మించారు. అవి నివాసయోగ్యంగా కూడా లేవు. ఆ తర్వాత దొడ్డిదారిన ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్లు పొందారు. గతంలోనూ ఇలా నిర్మించిన కట్టడాలను రెవెన్యూ, పురపాలక అధికారులు కూలినచవేయగా, మళ్లీ ఆక్రమణదారులు మళ్లీ పాగా వేశారు. స్థలంలో అక్కడక్కడా పాగా వేశారు. స్థలంలో అక్కడక్కడ చేపట్టిన నిర్మాణాలు సుమారు వెయ్యి గజాల్లో విస్తరించి ఉన్నాయి. నిర్లక్ష్యం చేస్తే స్థలం మొత్త కబ్జా చేరలో చిక్కే ప్రమాదం ఉందని పలువురు చెప్పున్నారు.

**- మున్సిపల్ అధికారుల అలసత్వమే కారణమా..?**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మునర్సిపాలిటీ పరిధిలో 18వ వార్డులోని సుమారు 2 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. ప్రగతినగర్ సర్వే నంబర్ 142లో ఎకరం 2 గుంటల ప్రభుత్వభూమిని కొందరు కబ్జా చేసి ఆ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంటే సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. ఈ విషయంపై కొన్ని నెలల క్రితం ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదుకు చేయగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయా. లేదా.. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకప్పటి చెరువును పూడ్చి నేడు తమ భూమి అంటూ కొందరు ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తున్నారని, ఏదైనా ఉంటే డబ్బులు చెల్లిసూనత మా పని నేను చేసుకుంటామని అధికారులు సైతం వారి అండదండలు ఉన్నాయని స్థానిక బడా నాయకులు ప్రజా ప్రతినిధులు సైతం దీంట్లో ఉండి వారి వెనుక నుంచి నడిపిస్తున్నారని కొందరు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వీరిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో లేదో లేక భూమిని పరులపాలు చేస్తారా ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందని అధికారులు చెప్పున్నారు. దీనిపై పలుమార్లు ఉన్నతాధికారులు ఆర్డీవో, కలెక్టర్, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు అందరికీ రాత పూర్వకంగా ఇచ్చినా నేటికీ దానిపై స్పందన లేదని, మున్సిపల్ అధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ బోర్డింగ్‌లు ఏర్పాటు చేసినా బోర్డింగ్ తొలగించిన వారిపై ఎందుకు చర్యలు చేపట్టడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు.

**- పుట్టగొడుగుల్లా రూములు... వాటికి నంబర్లు... కరెంట్ మీటర్లు**

మున్సిపాలిటీలోని 18వ వార్డులో అసలు ఖాళీ జాగాఎక్కడుంది... ఉన్నదంతా ప్రభుత్వ స్థలమే అయినా... ఆస్థలంలోనే కొత్తగా రూములు ఏర్పాటు చేసుకుంటే అధికారులు వాటికి ఇంటి నంబర్లు, కరెంట్ మీటర్లు ఎలా ఏర్పాటు చేస్తున్నారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీలో ఇంత దర్జాగా కబ్జాకు పాల్పడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే కబ్జా చేసే వారి వెనుక స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలు పుష్కలంగానే ఉండటం వల్ల వారు ఆడిందే ఆటపాడిందే పాటగా సాగుతోందని, అందుకే అధికారులు కూడా ఏం చేయడం లేదని, చూసీ చూడనట్లుగానే వ్యవహరిస్తున్నారంటూ ప్రజలు చెప్పకనే చెప్పున్నారు. దీనిపై కలెక్టర్ సార్ దృష్టి సారించాలంటూ ప్రజలు కోరుతున్నారు.

**- అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు: మాచర్ల శ్రీనివాస్, పట్టణ సహాయ సీపీఐ కార్యదర్శి**

గతంలో చెరువుల ఉండేది. కొంత మంది వ్యక్తులు దీన్ని కబ్జా చేశారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించాము. ఎవరూ పట్టించుకోలేదు. గతంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులకు కూడా తెలియజేశాం. మున్సిపల్ అధికారుల అండదండలతో కొంత మంది అనధికారికంగా రూమ్‌లు కట్టుకొని ఇంటి నంబర్లు కూడా తీసుకున్నారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా స్పందన రాలేదు. సీపీఐ తరపున పోరాటాలు చేస్తున్నాం. ఇకనైనా అసలైన బాధ్యులు చర్యలు తీసుకోవాలి.

## గరిడేపల్లి కంటి వెలుగు ప్రారంభం



కామేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :
కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ధరావత్ రాంజీనాయక్, ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా బుధవారం ప్రారంభించారు. గ్రామస్తులందరూ శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అంధత్వం నుండి రక్షణ పొందాలన్నారు. కంటి వెలుగు శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మాలోత్ రాజ్‌కుమార్, నేత్ర వైద్య సహాయకులు రాజశేఖర్, గ్రామ పెద్దలు బట్టు నానునాయక్, వైద్య సిబ్బంది, సెర్ప్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పండితాపురం సంతలో హెచ్ఐవి ఎయిడ్స్ పై కళా ప్రదర్శనలు



కామేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :
జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ పర్యవేక్షణలో తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి వారి ఆధ్వర్యంలో కామేపల్లి మండలం పండితాపురం సంతలో పోలూరి రాము, జానపద కళాబృందం హెచ్ఐవి ఎయిడ్స్ పై బుధవారం పల్లెసుద్దుల కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి ఏలా వస్తుంది...? రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వస్తే ప్రభుత్వ దవాఖానాలో ఏఆర్టీ మందులు వాడి జీవితకాలాన్ని పెంచుకోవాలని, తప్పని సరి పరిస్థితిలో కండోమ్ వాడాలని కోరారు. సుఖవ్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 18ఏళ్ళు నిండడిన వారు మొదలుకొని ప్రతి ఒక్కరు హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. రక్తదానం చేయాలని, అలాగే ప్రాణదాతలు కావాలన్నారు. ఈ రక్తం ప్రభుత్వం గుర్తింపు పొందిన బ్లడ్ బ్యాంక్‌లలో మాత్రమే రక్తం ఇవ్వాలని, తీసుకోవాలని, అనుమానం వచ్చిన వాళ్ళు ప్రభుత్వ ఆస్పత్రులలో ఐసీటీసీ కేంద్రాలలో రక్త పరీక్షచేయించుకోవాలని ప్రతి గర్భిణీస్త్రీ తన జీవిత భాగస్వామితో పీటీసీటీ కేంద్రాలలో హెచ్ఐవి పరీక్షలు చేయించుకొని తల్లికి హెచ్ఐవి ఉంటే బిడ్డకు సోకకుండా మందులు వాడాలని, హెచ్ఐవి వచ్చిన వారి పట్ల వివక్షత చూపకుండా వారిఇన ఆదరించాలని కళారూపాల ద్వారా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ నాగరాణి, కళాకారులు పోలూరి రాము, నరాటి చంద్రమోహన్, ఆరెంపుల సతీష్, లక్ష్మీకాంతం, నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలి...

కామేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :
ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే అమలు పరచాలని పీఆర్టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి రాములు బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొంతమంది ఉపాధ్యాయులు వివిధ కారణాలు చూపుతూ కోర్టులో కేసులు వేయడం వల్ల ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతుందని, ప్రభుత్వం వాటన్నింటికి త్వరితగతిన పరిష్కారం చూపి పదోన్నతులు షెడ్యూల్ తక్షణమే అమలు పరచాలని కోరారు. ఈ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ఆన్‌లైన్‌లో వెబ్ కౌన్సిలింగ్‌లో కాకు ండా, ఆఫ్‌లైన్‌లో మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా జరపాలని పేర్కొ న్నారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు, ఎస్ నాగిరెడ్డి కె వెంకటరమణ, పొట్ల నాగేశ్వరరావు, ఎండి వలి, హన్మంతరావు, డి కోటేశ్వరరావు, జి రమేషన, మురళీధర్‌రెడ్డి, బి జయ, టి సునీత, టీ వాణి, కె నాగలక్ష్మీ, పి విజయలక్ష్మీ, రేవతి, పాల్గొన్నారు.

### ఎస్ఎస్‌సీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలి...

కామేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :
10వ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ బుధవారం పేర్కొన్నారు. ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ ప్రారంభించారు. . 100శాతం ఫలితాలను సాధించి పాఠశాలకు మంచి పేరుని తీసుకొచ్చి బావి జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలని కోరారు.

## నాటు సారా విక్రేతకి 141 రోజులు జైలు శిక్ష



కామేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :
కామేపల్లి మండలం టేకులతండాకు చెందిన బానోత్ విజయ్‌కు కామేపల్లి మండల తహశీల్దార్ కోట రవికుమాఅన 141 రోజులు జైలు శిక్షను బుధవారం విదించారు. నింధితురాలు నాటుసారా అమ్ముతూ గతంలో పట్టుబడగా ఎక్సైజ్ అధికారులు ఆమెను బైండోవర్ చేశారు. మళ్ళీ గత నెల 30న సారా అమ్ముతూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా తహశీల్దార్ కోట రవికుమార్, ఆమెకు రూ. 1లక్ష జరిమానా విధించారు. అయితే నిర్ణీత గడువులోగా జరిమానా చెల్లించకపోవడంతో విజయ్‌కు తహశీల్దార్ కోట రవికుమార్ 141రోజులు జైలు శిక్ష విధించగా ఎక్సైజ్ ఎస్సై రమణ, సిబ్బంది ఆమెను ఖమ్మం జిల్లా జైలుకు తరలించారు.

## మోటార్ సైకిల్ ఢీ....దంపతులకు తీవ్ర గాయాలు

కామేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :
మోటార్ సైకిల్ ఢీకొని దంపతులకు తీవ్రంగా గాయాపడిన సంఘటన పండితాపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. పాపటపల్లి నుంచి పండితాపురంకు మోటార్ సైకిల్‌పై వెలుతున్న దంపతులను ఎదురుగా వస్తున్న మరో మోటార్ సైకిల్ వేగంగా వచ్చి స్థానిక ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం సమీపంలో ఢీకొంది. దీంతో పాపటపల్లికి చెందిన దంపతులు చవ్వ నాగేశ్వరరావు అతని భార్య రమ గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానికులు 108లో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## గరిడేపల్లిలో మన ఊరు - మన బడి పనులు పరిశీలన



కామేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :
మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న వంటగది నిర్మాణం, మంచినీటి సౌకర్యం, విద్యుదీకరణ, ప్రహరీగోడ నిర్మాణ పనులను ఎంపీడీవో గుప్తా బుధవారం పరిశీలించారు. పనులలో నాణ్యత ఉండాలని, త్వరితగతిన పూర్తి చేయాలని నాణ్యత లోపించితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారావత్ రాంజీ, పాఠశాల ప్రధానో పాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ భట్టు నామ, పంచాయితీ సెక్రటరీ బి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## సాతానిగూడెంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

కామేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :
సాతానుగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని రాజీవ్‌నగర్ తండాలో



సీడీపీ నిధులు రూ. 5లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. నిధులు కేటాయించి నిర్వాన పనులకు చేయూతనందించినందుకు ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రహదారి నిర్మాణ పనులు ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ బదావత్ నాగమణి, ఎంపీపీ బానోతు సునీత, రామదాసు నాయక్, ఎంపీటీసీ కీసర మంజుల, గ్రామ పెద్దలు కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, యలమద్ది నర్సింహారావు, ఉప సర్పంచ్ ఎలమద్ది అలివేలు, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, మంగిత్యానాయక్, దుద్దుకూరి నాగేశ్వరరావు త ు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



కల్లూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో కలకొడిమ నుండి వస్తున్న అక్రమ రేషన్ బియ్యం 55 బస్తాలను పట్టుకున్నట్లు ఎస్ఐ పి. రఘు తెలిపారు. వీటికి సంబంధించి ఆచంటి భరత్, నరుకుళ్ళ నవీన్, జంపాల కృష్ణ, రామకనకాచారి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిట్టపల్లి క్లాత్‌షోరూమ్‌లో అగ్ని ప్రమాదం

వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



వైరాలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న మిట్టపల్లి శ్రీనివాసరావు క్లాత్ షోరూమ్‌లో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. షోరూమ్‌లో ఉదయం 7గంటల సమయంలో పొగలు వ్యాపించడాన్ని గుర్తించి స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వైరత అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఈ అగ్నిప్రమాదం జరిగిందని స్థానికులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో షోరూమ్‌లోని నూతన వస్త్రాలు చీరలతో పాటు ఫర్నిచర్ బుక్స్ కాలిపోయాయి. షోరూమ్‌లో సీలింగ్‌పై భాగంలో ప్రారంభమైన మంటలు షోరూమ్ మొత్తం వ్యాపించడంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే మంటలను ఆర్పడంలో ప్రమాదం తప్పింది. ప్రమాదంలో సుమారు రూ.2లక్షలు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు





వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ చైల్డ్ క్యాన్సర్‌డే సందర్భంగా గర్ల్స్ హైస్కూల్ నందు సదస్సు నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధి నిపుణులు ఖమ్మం ఆర్కా హాస్పిటల్ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ వీరపనేని ప్రదీప్ మాట్లాడుతూ ముందుగా వ్యాధిని నిర్ధారించడం ద్వారా మంచి వైద్య ఆహారాలు, అలవాట్లు ద్వారా జీవితాన్ని జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చని అన్నారు. మురళీకృష్ణ హాస్పిటల్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎన్ని రకాల క్యాన్సర్లు వ్యాధులు అయినా మొదటి స్టేజీలోనే గుర్తిసేనత మనిషికి ప్రాణాపాయం ఉండదని, మంచి ఆహారంతో క్యాన్సర్ జయించవచ్చని అన్నారు. అవగాహన సదస్సులో 200 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జెడ్పిటిసి ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే 5వ వార్డులో కంటి వైద్యశిబిరం

వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:
వైరాలోని సాయిబాబా మందిరంలో రెండో విడత కంటి వెలుగు కేంద్రం ప్రారంభం అవుతుందని కౌన్సిలర్ మాదినేని సునీత తెలిపారు. ప్రజలందరూ కంటి వెలుగు కేంద్రాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.




# హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

**-ఎమ్మెల్యే పొదెం**

భద్రాచలం (ప్రభాతవార్త):
భావిభారత ప్రధాని, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ చీఫ్ ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విజయవంతం అవ్వటానికి నా పిలుపు అందుకున్న వెంటనే వేలాదిగా వేలాది మందిగా హాజరై యాత్ర విజయానికి కృషి చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు అంటూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా జిల్లాలో యాత్ర ఆఖరి రోజు సారపాక నుండి భద్రాచలం అంబేద్కర్ సెంటర్ వరకు జరిగిన అభియాన్ జోడు యాత్రలో పాల్గొన్నటువంటి సీఎల్పీ నాయకులు మల్లుభట్టి విక్రమార్క, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ మల్లు రవి, కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హెచ్.హనుమంతరావు, కేంద్ర మాజీ మంత్రివర్యులు పోరిక బలరాంనాయక్,



మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీ సరిసిల్ల రాజయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డిలకు రాష్ట్రంలో, జిల్లాలోని ఆయా నియోజకవర్గాల పిసిసి సభ్యులకు, నియోజకవర్గల ఇంచార్జ్‌లకు, మండల అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త :



శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గంలోని బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామంలో సంతు శ్రీసేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి కే.వీ.రమణ, ఈసీ మెంబర్ ఇల్లందుల శేషు, సీతారామయ్య తదితరులు పాల్గొని అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కే.వీ.రమణ మాట్లాడుతూ .. సేవాలాల్ మహారాజ్ బోధనలను గుర్తుచేసుకుంటే ఈ లోకంలో సమస్త జీవకోటికి తల్లిగా వెలసిన అమ్మా భవాని గురించి చెబుతూ అమ్మవారిని పూజించాలని, కానీ ఫలితం ఆశించవద్దని బంజారాలకు బోధించారని, అదేవిధంగా హింస పాపమని, మత్తు, ధూమపానం శాపమని హితవు పలికి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రజలందరికి హితవు పలికారన్నారు. ఆయన బోధనలు ప్రతి బంజారా జాతి మాత్రమే కాక యావన్మంది ప్రజానీకం అనుసరిస్తూ జీవించాలని పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

సారపాక, (ప్రభాతవార్త :
ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బూర్గంపహాడ్ కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు బిక్కసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని సారపాక గ్రామానికి చెందిన యడమకంటి కృష్ణారెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో కృష్ణారెడ్డి కుటుంబానికి యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకం కింద మంజూరైన లక్షరూపాయలను చెక్కును బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ మేనేజర్ కే.శ్రీనివాస్, పీఏసీఎస్ సీఈవో బి.వి.ప్రసాద్, కార్యదర్శులు పి.తిరుపతిరెడ్డి, ఎస్ట్ ఉమర్, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపీ ఆధ్వర్యంలో ప్రజాఘోష

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల బిజేపీ ఆధ్వర్యంలో ప్రజాఘోష ఛీఫ్ కార్నర్ మీటింగ్ బుధవారం సీతారాంపురం గ్రామంలో నిర్వహించారు. బిజేపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సీతారాంపురం గ్రామంలోని బూత్ నెంబర్ 123, 125, 128లో శక్తి కేంద్ర ఇంచార్జ్ మోత్కూరి రాధ అధ్యక్షతన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. దేశ రక్షణ ధర్మం కొరకు భారతీయ పార్టీకి రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్, ఉపాధ్యక్షుడు అపకా శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు కే.నాగభాస్కర్ కాక రాంబాబు, కుర్సం వసంతరావు, తెల్లం చలపతి, ఏడుకొండలు, బి.సాంబ, మోత్కూరి రాము, కాటిబోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సేవలు వినియోగించుకోండి

**-మేనేజర్ కిషోర్**


సారపాక, (ప్రభాతవార్త :




బూర్గంపహాడ్ మండలం సారపాకలో గల ఆర్చి ఎదురుగా ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సేవలు వినియోగదారులు వినియోగించుకోవాలని సదరు బ్యాంకు మేనేజర్ కిషోర్ ప్రజలకు తెలియజేశారు. సేవింగ్స్, కరెంటు అకౌంట్స్ కొనసాగుతూ ఉన్నాయని, లాకర్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని, ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించు కోవాలని, ఖాతాదారులకు తమ సేవలు అందించినట్లుగా పేర్కొన్నారు. వివరాలకు 9704500171 నెంబర్‌ను సంప్రదించాలని అన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ (ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## కాటారం సబ్ డివిజన్‌లో కాపర్ వైర్ చోరీ

**-వరుస చోరీలకు పాల్పడుతున్న దుండగులు**

కాటారం, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త
కాటారం మండలంలోని గంగారం, దామెరకుంట గ్రామ శివార్లలోని పంట పొలాల్లో గల విద్యుత్ ట్రాన్స్ పార్మర్లను గుర్తు తెలియని దుండగులు పగులగొట్టి కాపర్ వైర్‌ను చోరీ చేసినట్లు రైతులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఈక్రమంలో రైతులు రోజు వారిలో భాగంగా మంగళవారం తెల్లవారు జామున పొలాల వద్దకు వచ్చి చూసే సరికి ట్రాన్స్ ఫార్మర్లు పగులగొట్టి కాపర్ వైర్‌ను ఎత్తుకెల్లినట్లు ఉన్నాయని తెలిపారు. చోరికి గురైన కాపర్ వైర్ల విలువ సుమారు రూ.2లక్షల వరకు ఉంటుందని విద్యుత్ లైన్‌మెన్ ప్రవీణ్ తెలిపారు. సంఘటనపై ట్రాన్స్ కో అధికారులు పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా గత కొన్ని రోజుల క్రితం మహదేవపూర్, మలహర్ రావు మండలాల్లో సైతం చోరీలు జరిగినట్లు రైతులు తెలుపుతున్నారు. కాగా ఇప్పటికే కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడడం కొసమెరుపు.

## కులమతాంతర వివాహాలతో సమసమాజ స్థాపన

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త
కుల మతాంతర వివాహాలతోనే సమ సమాజ స్థాపన జరుగుతుందని కేవిపిఎస్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ అన్నారు. ప్రేమికుల దినోత్సవంను పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ అధ్యక్షత వహించగా దేవేందర్ మాట్లాడుతూ సమాజంలోని కుల, మతాలను ఎదిరించి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎదిరించి ప్రేమ వివాహం చేసుకోని జీవించటం ఈ సమాజానికి ఆదర్శంగా నిలవటం అబినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కులమతాంతర వివాహాల జంటలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, రాజేందర్, రాజన్న, రమేష్, రాజశేఖర్, సుజాత, మౌనిక, దామెర కిరణ్, రామస్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్

కోల్‌బెల్ట్, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త
భూపాల పల్లి ఏరియాలో గైర్హాజర్ కార్మికులకు బుధవారం జీఎం బళ్లారి శ్రీనివాసరావు కౌన్సిలింగ్ నిర్వహిం చారు. భూపాల పల్లి ఏరియాలోని గనులలో గైర్హాజర్ అవుతున్న కార్మికుల కుటుంబాలతో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం తదితరులు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. ఏరియాలోని వృత్తి శిక్షణ కేంద్రంలో జరిగే కౌన్సిలింగ్‌కు 01.01.2022 నుండి 31.12.2022 వరకు 50 మస్టర్ల కన్నా తక్కువ కలిగిన వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించి సక్రమంగా విధులకు హాజరు కావాలని సూచించారు. సింగరేణి తరపున విధులకు హాజరయ్యే కార్మికులకు తోడ్పాటును అందిస్తుందని అన్నారు. తెలంగాణలోని సింగరేణి పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నందున సక్రమంగా విధులకు హాజరు కావటంతో పాటు ఉత్పత్తి ఉత్పాదకతకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కౌన్సిలింగ్‌లో ప్రేరణ సలహాదారులు డాక్టర్ శశికుమార్, ఎస్ఈ వసంత్‌కుమార్, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్యాం ప్రసాద్, యూనియన్ నాయకులు బడితెల సమ్మయ్య, చంద్రమౌళి, సేవా కార్యదర్శి లక్ష్మి, సభ్యురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.



# విమర్శనాస్త్రాలు ఫలితం మిచ్చేనా?!

### తప్పులెన్నువారు తమ తప్పు లెరుగరు!

పరకాల- ప్రభాతవార్త:

పరకాల నియోజకవర్గంలో ప్రధానపార్టీలతో పాటు నూతనంగా రాజకీయ తెరంగేట్రం చేసిన పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. అదుమ్ము తాలూకు దూళి ఓటర్లైన జనంపై పడి వారిని అయోమయానికి గురిచేస్తుందని రాజకీయ విశ్లేషకులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో అనూహ్యంగా రాజకీయ మార్పిడి ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ఒక ప్రధాన పార్టీ ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నాయకులను తమ పార్టీలో చేర్పించుకోవడానికి అన్ని రకాల ఉపయాలను పాచికగా ప్రయోగిస్తున్నది. దీంతో ఆ పార్టీ పట్టు సాధించాలని తనదైన రీతిలో పావులు కదుపుతోంది. ప్రధానంగా బిజెపి పార్టీ బిఆర్ఎస్‌లోని ముఖ్య నాయకులను తమ వైపు వచ్చేలా వ్యూహాత్మకంగా వ్యవమరిస్తోంది. దాన్ని ఆసరాగా చేసుకొని బిజెపి నాయకులు ఇక్కడ నిర్వహించే పలు సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై విమర్శనాస్త్రాలు సందిస్తోంది. తొలుత ఎమ్మెల్యే వైఫల్యాలను ఎండగట్టి నిర్వీర్యం చేయాలని యోచిస్తుంది. తదనంతరం ఆ పార్టీకీ చెందిన ప్రజాప్రతినిధులను తమ పార్టీలోకి సులభంగా ఆహ్వానించవచ్చని భావిస్తోంది. ఇది ఇలా ఉండగా ఇటీవల కాంగ్రెస్ వర్గీయుల్లో తిరిగి నూతన ఉత్స వం పులుముకుంది. ఈ క్రమంలోనే పరకాల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి ఆ పార్టీ శ్రేణులకు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్‌సే హాత్ జూడో యాత్రలో పరకాల నియోజకవర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు షర్మిలా కూడా పరకాలలో పాదయాత్ర నిర్వహించారు. కాగా ఈ పార్టీలన్నీ బిజెపి బిఆర్ఎస్ పాలకుల తీరుపై ఒక్క సారిగా విరుచుకు పడుతూ వారి తప్పుల తుర్పారాను జల్లెడ పట్టేలా పలు రకాల ఆరోపణలు వెళ్ళ గక్కుతున్నారు. తిట్ల లాంటి ఆరోపణలు విమర్శలతో దుమ్మెత్తి పోస్తున్నారు. ఏ పార్టీ మీటింగ్‌కు పోతే ఏమున్నది ఒకరిని ఒకరు దూషించుకోవడం తప్ప అని ఓటర్ మహాశయా జనులు దూళి దులుపుకుంటూ వస్తున్నారు. ప్రధానంగా బిజెపి బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల విమర్శనాస్త్రాలతో విని విని విసుగు వచ్చి ఒక వృద్ధ, ఒక ఓటర్ మహాశయుడు అన్న మాట తప్పు లెన్నువారు తమ తప్పు ఎరుగరయా అనుకుంటూ పోవడం కొసమెరుపు.

## ప్రజా సంక్షేమం బిజెపితోనే సాధ్యం

పరకాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం బిజెపితోనే సాధ్యమని ఆ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి అన్నారు. బుదవారం పరకాల మండలం పోరాం గ్రామంలో బిజెపి ప్రజాగోష బిజెపి భరోసా కార్నర్ సమావేశం భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర ఇంచార్జి కొయ్యడ రమేష్, బిజెపి మండల అధ్యక్షులు పుట్టా రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం పేద ప్రజలకు 1200 రకాల జబ్బులను నయం చేయడానికి ఉపయోపగుడుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు అందకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడి సుపరిపాలనలో బడుగు, బలహీణ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ 19 రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యమన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇల్లులేని ప్రతి తెల్ల రేషన్ కార్డు దారునికి డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వాలని ఇవ్వని పక్షంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు.




### సేవాలాల్ మహారాజ్ జయంతి సంబురాలు



బోనకల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :

గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ 284వ జయంది సందర్బంగా రాష్ట్ర గిరిజన మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన భోగ్ బండార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజేపీ రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ కుమార్ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సెన్ నాయక్, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వైరా నియోజకవర్గ నాయకులు బీపీ నాయక్, అటవీ భూ సేకరణ రాష్ట్ర కన్వీనర్ భూక్యా శ్రీను, సహచర మిత్రులు బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగాబండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ... లంబాడి బాషకు లిపి లేకపోయిన కూడా భారతదేశమంతటా గిరిజనుల ఐక్యత కోసం, గిరిజన జాతి అభివృద్ధి కోసం ఆచార సాంప్రదాయాన్ని కాపాడడం కోసం చేసిన కృషి వల్ల ఆయన యుగపురుషుడయ్యాడని, అలాగే సేవాలాల్ మహారాజ్ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఆయన సకల జనులందరికి ఆరాధ్య దేవుడని కొనియాడారు.

# అంజన్న ఆలయ పునర్మిర్మాణాల పనులకు డైరెక్షన్ ఇచ్చిన కేసీఆర్

మల్యాల, ప్రభాత వార్త:

కొండగట్టులో అభివృద్ధి విస్తరణ పనుల నిర్వహణపై సిఎం కేసీఆర్ ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షలో పలు డైరెక్షన్స్ ఇచ్చారు. భారతదేశంలోనే పెద్ద ఆలయంగా కొండగట్టు అంజన్న ఆలయం పేరు వినపడేలా అత్యంత గొప్పగా అన్ని హంగులతో, భక్తులకు సకల సౌకర్యాలతో తీర్చిదిద్దాలని అధికారులను సిఎం కేసీఆర్ ఆదేశించారు. ఇందులో ప్రధానంగా సిఎం సూచించిన వాటిలో ముఖ్య అంశాలు.....

- దేవాలయాన్ని భక్తుల అవసరాలకు అనుగుణంగా విస్తరించడానికి సేకరించాల్సి న భూములు, సంబందిత అంశాలపై లొకేషన్ మ్యాపుతో పూర్తిగా పరిశీలించిన సిఎం కేసీఆర్
- కొండగట్టు అంజన్న స్థల పురాణం గురించి సిఎం కేసీఆర్‌రే స్వయంగా అధికారులకు వివరించారు.
- వైష్ణవ సాంప్రదాయాన్ని అనుసరించి ఆలయ పునర్నిర్మాణానికి, అభివృద్ధిని చేపట్టనున్నట్లు సృష్టం చేసిన సిఎం.
- నిధులకు ఎలాంటి కొరత లేదని, 1000 కోట్ల రూపాయలైన కేటాయించేందుకు సిద్ధమని చెప్పిన సిఎం





-- యాదగిరి గుట్ట ఆలయ నిర్మాణం సమయంలో చేపట్టిన సూక్ష్మ పరిశీలన, విస్తృత స్థాయి సమావేశాల మాదిరి అంజన్న ఆలయ పునర్మిర్మాణం, అభివృద్ధి పనులను కూడా చేపడతామని సృష్టం చేసిన కేసీఆర్.
- ఆగమ శాస్త్ర నియమాలను అనుసరించి గర్భాలయం మినహా ఆలయాన్ని విస్తరించాలని సిఎం ఆదేశించారు.
- వాస్తు నియమాల ప్రకారం ఏ నిర్మాణాన్ని ఎక్కడ చేపట్టాలో నిర్ణయించుకోవాలన్నారు.
- ఏటా లక్షలాది మంది దీక్షాపరులు దీక్ష చేపడతారని, వారికి అన్ని



సౌకర్యాలతో కూడిన వసతులను ఏర్పాటు చేయాలి.
- మంగళవారం, శని, ఆదివారాల్లో రద్దీ సమయాలతో పాటు, హనుమాన్ జయంతి, ఇతర పండుగల సందర్భాల్లో భక్తుల తాకిడిని తట్టుకునేలా నిర్మాణం చేపట్టాలి
- ప్రస్తుతం వస్తున్న భక్తులతో పాటు, ఆలయ అభివృద్ధి తర్వాత పెరగనున్న రద్ధీకి అనుగుణంగా సౌకర్యాలు అందించేలా నిర్మాణ పనులు చేపట్టాలి.
- క్యూలైన్ల నిర్మాణం, ఎంత మంది భక్తులు వచ్చినా ఇబ్బందులు కలగకుండా, రవాణా సౌకర్యాలు, విశాలమైన ప్రధాన ద్వారం ఏర్పాటు
- హనుమాన్ జయంతికి సగం భారతదేశం కొండగట్టు అంజన్న వైపు మరలేలా నిర్మాణం ఉండాలి
- కాళేశ్వరం నీటిని పైపుల ద్వారా కొండగట్టుకు తరలించి భక్తుల సౌకర్యాలకు సరిపోయేలా నీటి వసతిని కల్పించాలని ఆదేశాలు.
- విద్యుత్ సబ్‌స్టేషన్, దవాఖానా, బస్టాండ్, పార్కింగ్ స్థలం, రోడ్ల నిర్మాణం, పుష్కరిణి, వాటర్ ట్యాంకులు, నీటి వసతి, కాలేజీల నిర్మాణం, దీక్షాపరుల మంటపం, పోలీస్ స్టేషన్, కళ్యాణ కట్ట తదితర మౌళిక వసతుల భవిష్యత్ కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించాలని సృష్టం చేసిన సిఎం
- ఈ నిర్మాణానికి సంబంధించి శిల్పులను సమకూర్చాలని ఆనంద్ సాయికి సూచించారు
- ఆలయ నిర్మాణం పూర్తి కావడానికి కనీసం మూడు సంవత్స రాల కాలం పడుతుందని, అప్పటి దాకా ఆగమ శాస్త్ర నియామాలను అనుసరించి బాలాలయాన్ని నిర్మించాలని అధికారులకు తెలిపిన సిఎం
- గుట్టలపై నుంచి సహజంగా ప్రవహించే నీటి ప్రవాహం సంతులోని లొద్దిలో నీటి లభ్యత గురించి, దాని అభివృద్ధి గురించి సిఎం చర్చించారు.
- గుట్ట చుట్టు ఉన్న చెరువుల గురించి ఇరిగేషన్ అధికారులతో ఆరా తీసిన సిఎం
- గుట్ట మీద కాటేజీల నిర్మాణానికి దాతలను ఆహ్వానించాలి, ఇప్పటికే శ్వేత గ్రానైట్స్ వారు నిర్మించి కాటేజ్ విస్తరణలో పోతున్నందున దాన్ని తిరిగి నిర్మిస్తామని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. దానికి తగిన స్థలాన్ని కేటాయించాలని కోరారు. అందుకు సిఎం గంగుల కమలాకర్ ను అభినందించారు.
- కళ్యాణ కట్ట దగ్గర పుష్కరిణీలు ఏర్పాటు చేయాలన్నారు. కళ్యాణ కట్ట పుష్కరిణి పక్కపక్కన ఉండడంతో పాటు స్త్రీలు, పురుషులకు ప్రత్యేక



పుష్కరిణులు ఏర్పాటు చేయాలని అన్నారు.
- కొండగట్టు అంజన్న అభయారణ్యం ప్రాంతం మైసూరు - ఊటి రహదారిలోని నీలగిరి కొండలోని బందీపూర్ అభయారణ్యం మాదిరి మార్చాలని అటవీశాఖ అధికారి భూపాల్ రెడ్డికి సిఎం సూచన
- స్థల పురాణం పుస్తకాలను ముద్రించాలని, రాష్ట్రంలోని అన్ని ఆలయాల స్థల పురాణ పుస్తకాలు ఉండేలా అందుబాటులో చూసుకోవాలని ఆదేశం
- ఆధ్యాత్మిక పర్యాటకుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని టూరిజం శాఖ ఎండి మనోహార్ రావును సిఎం ఆదేశించారు
- మొదటి మూలవిరాట్టును దర్శించుకున్న తర్వాత అమ్మవారిని, ఆ తర్వాత వెంకటేశ్వర స్వామిని, తర్వాత గుట్ట కింద బేతాళ స్వామి దర్శనం., రాముల వారి పాదుకల దర్శనం సర్క్యూట్ అనుసరించి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.
- గుట్ట మీదకి వచ్చే వివిఐపి ల కోసం యాదగిరిగుట్ట మాదిరి ప్రెసిడెన్షియల్ సూట్, వివిఐసి సూట్ల నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని ఎంపిక చేసి, వాస్తు నియామాలను అనుసరించి నిర్మాణాలు చేపట్టాలన్నారు.
- రెండు నెలల్లో కొండగట్టు అంజన్న ఆలయానికి నీటి సప్లై జరిగేలా మిషన్ భగీరథ ఫ్లడ్ ఫ్లో కెనాల్ నుంచి నీటిని తరలించే పనులను తక్షణమే పనులు చేపట్టాలి. రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా సాగిన సమావేశంలో ఆలయ పునర్మిర్మాణం, అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాల్సి ందిగా సిఎం ఆదేశాలు ఇచ్చారు.




## ప్రారంభమైన డీలర్ల శిక్షణా తరగతులు

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*




జిల్లా వ్యవసాయశాఖ తరపున జిల్లాలో డిప్లమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ ఏడవ బ్యాచ్ శిక్షణా తరగతులను లోతువాగు రైతువేదికలో ప్రారంభించారు. జిల్లా వ్యవస్థాయి సంఘం చైర్మన్, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొని శిక్షణా తరగతులను ప్రారంభించారు. డీఏవో కొర్సా అభిమన్యుడు, జిల్లా ఉద్యాన అధికారి మరియన్న, కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ, ఏడీఏ లాల్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

## సోమలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా శ్యాంసుందర్‌రెడ్డి

*సుజాతనగర్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన సుజాతనగర్‌లోని శ్రీ సోమలింగేశ్వర స్వామి దేవాలయం ఆలయ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. 2023 సంవత్సరానికి గాను నరూతనంగా ఎన్నికైన కమిటీని దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున శివాలయం చైర్మన్‌గా వేపలగడ్డ గ్రామానికి చెందిన అన్నపురెడ్డి శ్యాంసుందర్‌రెడ్డిని నియమించారు. కమిటీ సభ్యులుగా ఉబ్బనపల్లి ప్రసాద్, భూక్యా శోభన్, గడ్డం వీర రాజశేఖర్, వేములపల్లి వెంకట్రావ్, చేతుల పరమయ్య, సుగ్గల రాధికలను నూతనంగా ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## రెండవ రోజు కొనసాగిన ప్రతిష్ట మహోత్సవ పూజలు

**- దేవతా మూర్తులకు అభిషేకాలు**

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

మండలంలోని తెలగరామవరం గ్రామంలో గత రెండు రోజులుగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ సీతారామలక్ష్మణ హనుమాన్ ముత్యాలమ్మ, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గ్రామంలో వేద పండితులు మంగళవాయిద్యాల నడుమ విగ్రహాల ఊరేగింపు జరిగింది. వేద పండితులు కొడమంచిలి రాధాకృష్ణశర్మ దగ్గరుండి పూజలు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహోత్సవ నిర్వాహకులు చావల పురుషోత్తంరావు, చంద్రగిరి హరికృష్ణ, శ్రీనివాసరావు, చావల శ్రీనివాసరావు, వినోదారావు, నారాయణ, మిర్యాల వెంకన్న, తోట శ్రీను, పొలిశెట్టి వీరయ్య, యాసారపు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో 2కే వాకథన్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*



రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల ప్రకారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లాలో 2కే వాకథన్ నిర్వహించారు. యువర్ ఫైనాన్సియల్ బిహేవియర్ - యువర్ సేవియర్ అనే నినాదంతో ఈ కార్యక్రమంలో జరిగింది. పొదుపును సురక్షితంగా ఉండే పథకాలలో పెట్టుబడి పెట్టుకోవాలని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియంత్రణ సంస్థల్లో మాత్రమే డిపాజిట్ చేయడం లేదా అప్పు తీసుకోవడం చేయాలని, ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్నాయని, బ్యాంకు కస్టమర్లు ఎవరూ తమ ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్ ఎవరికీ చెప్పకూడదని అన్నారు. పాత కలెక్టరేట్ నుంచి ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వరకు ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ మురళీకృష్ణ, ఏపీజీబీవీ రీజినల్ మేనేజర్ ఉదయ్‌కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడినడ, అన్ని బ్రాంచీల బీఎంలు శ్రీనివాసరావు, బాలకృష్ణ, శరత్, జగన్, వెంకటేష్, మురళీ, పవన్‌లు పాల్గొన్నారు.



## తహసీల్దార్ ఎదుట నలుగురు బైండోవర్

*జూలూరుపాడు, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*



మండలంలోని సూరారం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు నాటుసారా విక్రయాలు చేస్తుండగా పోలీసులు వారిని పట్టుకొని బైండోవర్ చేశారు. తహసీల్దార్ ఎదుట వారిని హాజరుపర్చారు. సూరారం గ్రామానికి చెందిన బానోత్ అరుణ, బానోత్ వెంకటేశ్వర్లు, కొర్రా వీరు, కొర్రా పద్మాలను ఎస్సై సాయికుమార్, హెచ్‌సీ ప్రకాష్‌రావులు పట్టుకొని తహసీల్దార్ ఎదుట హాజరుపర్చగా, మండల తహసీల్దార్ వారిని విచారించారు. అనంతరం కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

**- పాల్గొన్న బీజేపీ గిరిజన మోర్చ నాయకులు**

*పాల్వంచ, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

పాల్వంచ మున్సిపాలిటీలోని స్థానిక దమ్మపేట సెంటర్‌లో లంబాడీల ఆరాధ్యదైవంగా చూసే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని బీజేపీ గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతీ లంబాడీ సంత్ సేవాలాల్‌ను ఒక దైవంలాగా కొలుస్తారని అన్నారు. లంబాడీలకు దిశ చూపిన మహనీయుడని, లంబాడా జాతి ఆత్మ గౌరవానికి ఆయన ఒక దిక్సూచిగా నిలిచారన్నారు. సంత్‌సేవాలాల్ మహారాజ్ లంబాడీల కోసమే కాకుండా అన్ని అణగారిన వర్గాల ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేశాడని, అదే విధంగా మత మార్పిడీలకు వ్యతిరేకంగా తీవ్ర పోరాటం చేసిన ఒక గొప్ప హిందూ ధర్మ రక్షకుడని అన్నారు. ప్రతీ లంబాడీ బిడ్డ సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాతీరాం, అజ్మీరా రాం, మాలోత్ ప్రదీప్, గుగులోత్ వీరన్న, భట్టు ప్రేం, గుగులోత్ విజయ్, బానోత్ బిక్షం, పవన్, శివ, రఘు, పండు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*



కార్మిక వర్గం కోసం, పేద ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధన కోసం నేటి తరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు శేషగిరిరావు వర్ధంతిని, సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మబిక్షం జయంతిని నిర్వహించారు. తొలుత నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడినడ మురళి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, వంగా వెంకట్, రత్నకుమారి, మోతపలుకుల రమేష్, కిస్టాఫర్, మాతంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పంచాయతీకి 50 మంది కూలీలు తగ్గకుండా పనులకు వచ్చేలా చూడాలి

*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*


మండలంలోని ప్రతీ పంచాయతీకి 50 మంది కూలీలు తగ్గకుండా పనులకు వచ్చేలా చూడాలని డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు అన్నారు. పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్షించారు. ప్రతీ కుటుంబం వంద రోజులు పూర్తి చేసుకునేలా చూడాలని, కూలీలు కనీసం ఆరు గంటలు పని చేసి 257 రూపాయలు వేతనం అందేలా చూడాలని అన్నారు. ఉదయం, మధ్యాహ్నం ఆన్‌లైన్‌లో హాజరు పంపాలని సూచించారు. ఈసమావేశంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎంపీవో నారాయణ, ఏపీవో పోరండ్ల రంగా, ఈసీ పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రసహాయకులు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.



## బహుజనుల ఐక్యతతోనే సమసమాజ స్థాపన: కామేష్

*పాల్వంచ, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

సమసమాజ స్థాపన కోసం జనాభాలో 85 శాతానికి పైన ఉన్న బహుజనులు అందరూ ఐక్యం కావాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. బహుజనుల హక్కులను, స్వేచ్ఛను అగ్రవర్ణ పాలకులు కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రవర్ణాలలోని పేదల అభ్యున్నతిని పాలకులు విస్మరిస్తున్నారని అన్నారు. అన్ని రంగాల్లో బహుజనులంటేనే చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం చింతలచెరువు కమల, మాంకాళి స్వాతి, కనుమ సుశీల, మీరాబీ, లాలారాం, తదితరులు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బండి రమణి, కోలా మల్లికా, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కుమారి, మార్తమ్మలు పాల్గొన్నారు.



# పామాయిల్ సాగుపై రైతులు దృష్టి సారించాలి

**- వ్యవసాయశాఖ ఏడీఏ అబ్జల్ బేగం**



*చంద్రుగొండ, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

పామాయిల్ సాగుపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయశాఖ ఏడీఏ అబ్జల్‌బేగం అన్నారు. బుధవారం మద్దుకూరు గ్రామంలో ఉద్యానవన, పట్టుపరిశ్రమ, గోద్రేజ్ అగ్రోటెక్ ఆధ్వర్యంలో జరిగిన పామాయిల్ రైతుల అవగాహన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం పామాయిల్ సాగు కోసం సబ్సిడీ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, రైతులు సాగుపై దృష్టి సారించాలని, పామాయిల్‌కు మార్కెట్‌లో ఎప్పుడూ డిమాంనడ్ ఉంటుందని అన్నారు. పామాయిల్‌తో పాటు అంతతరపంటగా టమాట, ఇతర పంటలు సాగు చేసుకోవాలని అన్నారు. టమాట వల్ల ఎలుకల బాధ తగ్గుతుందని చెప్పారు. ఆర్గానిక్ మందులు వాడాలని, దాని వల్ల దిగుబడి పెరుగుతుందని, డ్రిప్ ఏర్పాటు చేసుకున్న వెంటనే మొక్కలు నాటుకోవాలని అన్నారు. ప్రతీ రోజు మొక్కలకు నీరు అందేలా చూసుకోవాలని, మొక్కలకు సూక్ష్మ పోషకాలు (మెగ్నీషియం, బోరాన్, జింక్) లాంటి లోపాలు రాకుండా చూడాలన్నారు. మొగిలో గుళికలు రైతులు దగ్గరుండి కూలీల చేత వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఏవో వినయ్, అన్నపురెడ్డిపల్లి అనూష, హార్టికల్చర్ అధికారి కిరణ్, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గాదె లింగయ్య, పంచాయతీ సర్పంచ్ పద్దం వినోద్, ఏఈవోలు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

*చుంచుపల్లి, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*



మండలంలోని అంబేద్కర్‌నగర్ పంచాయతీలో నూతనంగా నిర్మించబోయే స్లాబ్ కల్వర్టు నిర్మాణానికి ఎంపీపీ బాదావత్ శాంతి భూమిపూజ చేశారు. మండల పరిషత్ ఎఫ్ఎస్‌సీ నిధులు రూ.3.19 లక్షలతో రెండు స్లాబ్ కల్వర్టుల నిరానమణాలు చేయనున్నారు. ఈ పనులను ఆమె కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సకినాల రమేష్, సర్పంచ్ జగదాంబ, అచ్చా నాగరాజు, కుమారస్వామిలు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్‌డే

*కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో



బుధవారం పెన్షనర్స్‌డేను నిర్వహించారు. జిల్లాశాఖ అధ్యక్షుడు ఎల్.రాములు అధ్యక్షత వహించారు. సంఘం లక్ష్యాలను వివరించారు. సభ్యుల సహకారాన్ని కోరారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ జనరల్ హాస్పతటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బోడ కుమారస్వామి పాల్గొని ప్రభుత్వ ఆస్పత్రిలో కల్పించే సౌకర్యాలను, విశ్రాంత ఉద్యోగులకు ఆస్పత్రిలో ప్రత్యేక విధానంలో వైద్య వసతిని పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, అజారయ్య, ఆనంద్‌కుమార్, డీఆర్ ప్రసాద్, భాస్కర్, పాపయ్య, శేషగిరిరావులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి మహిళా చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ హైదరాబాద్ ఆదేశానుసారం ఈ నెల 17వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మహిళలకు జిల్లాస్థాయి ,రాష్ట్రస్థాయి చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం తెలిపారు. జిల్లా స్థాయి మహిళ్ళా చెస్ ఛాంపియన్‌షిప్‌న 16వ తేదీన సింగరేణి హైస్కూల్‌లో నిర్వహించనున్నామని, ప్రతిభ కనపర్చిన క్రీడాకారులను 17వ తేదీన హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, మరింత సమాచారం కోసం 9505423226 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## పాల్వంచ బంజారా భవన్‌లో సేవాలాల్ మహారాజ్ జయంతి

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని బంజారా భవన్‌లో సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని నిర్వహించారు. అతిథులుగా పాల్వంచ మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, కేటీపీఎస్ సీఈ ప్రభాకర్‌రావు, డీఈ వెంకటేశ్వరరావు, రాందాస్, మంగీలాల్, బంజారా భవన అధ్యక్షుడు బాలు నాయక్‌లు పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా భోగ్‌బండారో చేశారు. ఈకార్యక్రమంలో చందునాయక్, రాములు నాయక్, హీరాన్ గాంధీ, భద్రు నాయక్, బానోత్ నాగేశ్వరరావు , రాందాస్ నాయక్, రవినాయక్, హరి నాయక్‌లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి

*జూలూరుపాడు, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ఆదేశాల మేరకు బంజారా పెద్దల సమక్షంలో సేవాలాల్ 284వ జయంతిని జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, మండల ఉపాధ్యక్షుడు మైబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పణితి వెంకటేశ్వర్లు, మోదుగు రామకృష్ణ, రామిశెట్టి నాగేశ్వరరావు, తాళ్లూరి రామారావు, పోతురాజు నరసింహారావు, మాడుగుల నాగరాజు, పేరయ్య, కాకటి నరసింహారావు, ప్రభాకర్, పార్టీ నాయకులు, అభిమానులు, బంజారా సోదరులు పాల్గొన్నారు.






## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ జయంతి

*చుంచుపల్లి, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*



బంజారాల ఆరాధ్యదైవం సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను బీఎస్పీ ఆధ్వర్యంలో చుంచుపల్లి తండాలో ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బంజారా తెగలలో వెలుగులు నింపారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చారని అన్నారు. మాలోత్ వీరు నాయక్, లిగా నాయక్, శంకర్, ధంజ్యా, నాగమణి, లక్ష్మి, ప్రదీప్‌లు పాల్గొన్నారు.

## డైరెక్టర్ (పా)ను కలిసిన కొంకటి శ్రీనివాస్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

గత ఏడాది కాలంలో కార్మిక వర్గం ప్రశంసలు పొందిన సింగరేణి డైరెక్టర్ (పా) బలరాంను మరో ఏడాది పాటు అదే పదవిలో కొనసాగేలా నియమిస్తూ సీఎండీ శ్రీధర్ ఉతనతర్వులు జారీ చేశారు. ఈ మేరకు కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయంలో బలరాం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సింగరేణి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంకటి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పరిష్కరించాలని కోరారు.



## సత్తుపల్లిలో త్వరలో ఫిల్టర్‌బెడ్‌ను ప్రారంభించాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

సింగరేని కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లి క్వార్టర్లలో నివాసం ఉంటున్న ఉదోనయగ కుటుంబాల నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారని, త్వరలోనే ఫిల్టర్‌బెడ్‌ను ప్రారంభించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. బుధవారం ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, ఇంజనీర్ బాషాతో కలిసి ఆయన పరిశీలించారు. మార్చి 15వ తేదీలోపు ఫిల్టర్‌బెడ్‌ను ప్రారంభిస్తామని అధికారులు చెప్పారు. తాగునీటి సౌకర్యం లేకపోవడంతో కార్మిక కుటుంబాల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కిష్టారం ఓసీ పీవో, కిస్టారం పీవో ఎంవీ నరసిహారావుతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జీఎం కమిటీ మెంబర్ చెన్నకేశవరావు, శ్రీరాంమూర్తి, గద్దె మురళికృష్ణ, నిమ్మల రాజేశ్వరరావు, చారీ, శంకర్, శంకర్‌బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సుమారు రూ.1.24 కోట్లతో శ్రీరామనవమి ఏర్పాట్లకు సన్నాహాలు

## -టెండర్‌లకు ఆహ్వానం

<u>*భద్రాచలం, ప్రభాతవార్త :*</u>

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నందు జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు 2023 సందర్భంగా దేవస్థానంలోని అన్ని రకాల ఇంజనీరింగ్ పనులను నిర్వహించుటకై సంబంధిత గుత్తేదారులను టెండర్లలకు ఆహ్వానిస్తున్నట్లు దేవస్థాన అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విషయమై వారు వివరాలు వెల్లడించారు. కళ్యాణ మండపానికి, పర్ణశాలలోని విగ్రహాలకు పంచ కలర్ పెయింట్స్ వేయడానికి రూ.553,000లుగా అంచనా వేసినట్లు తెలిపారు. అదేవిధంగా సాలహారాలు, ఉప ఆలయ విమానాలు, తూర్పు మెట్లు మరియు పర్ణశాల ప్రాంతానికి పెయింటింగ్స్‌కు రూ.375,000లు, పెయింటింగ్ ప్లైవుడ్ ఆర్చ్ గేట్ల ఏర్పాటు మరియు తొలగింపునకై రూ.386,000లు, సెక్టార్ ప్రవేశ ద్వారాల ఏర్పాటు (8), అలంకారమైన ఫైబర్ ఆర్చ్‌గేట్లు (4), మరియు అద్దె ప్రాతిపదికన వస్త్ర అలంకరణకై రూ.785,000ల వ్యయం అంచనా వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఖమ్మం, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలంలోని ప్రధాన కూడళ్ళలో శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలు తెలిసేలా ఫ్లెక్సీ ఆర్చీలకై రూ.400,000లు, నైరుతీ మూలలో యాగశాల నిర్మాణానికి రూ.528,000లు, ఆలయ ప్రాంతం మరియు పర్ణశాల వద్ద వెదురు చాపలతో పెండల్స్ ఏర్పాటు మరియు తొలగింపు (15,050 స్క్వేర్‌ఫీట్స్ ) అద్దె ప్రాతిపదికన రూ.550,000లు, కళ్యాణ మండపానికి సెక్టార్లకు పెయింటింగ్, క్యూ-లైన్‌లు మొదలగున్నవి రూ.999,000లు,విస్తా కాంప్లెక్స్, స్టేడియం చుట్టూ తాత్కాలిక ఎం.ఎస్ పైప్ పెండల్స్ అందించడం (1,42,560 స్క్వేర్‌ఫీట్స్) అద్దె ప్రాతిపదికన రూ970,000లు, అద్దె ప్రాతిపదికన తాత్కాలిక ఎం.ఎస్.పైప్ పెండల్స్ అందించడం గోదావరి ఘాట్ వద్ద ఉచిత వసతి గృహాలు, కళ్యాణకట్ట దుస్తులు మార్చుకునే గదులు, లడ్డూ, తలంబ్రాల కౌంటర్‌లు, ఆకుపచ్చ చాపల సరఫరా, సైడ్ వాల్స్ డిజైన్ ,బెడ్‌లు, దిండ్లు మొదలైనవి (87,480 స్క్వేర్‌ఫీట్స్) రూ.734,000లు, అద్దె ప్రాతిపదికన ఉచిత వసతి గృహాల కోసం కార్పెట్‌లు, సైడ్‌వాల్స్ అందించడానికై రూ.770,000లు, 15 ప్రసాదం కౌంటర్ మరియు తలంబ్రాల కౌంటర్‌లు 60, అద్దె ప్రాతిపదికన ఏర్పాటు రూ. 700,000లు, కళ్యాణమండపంలో రెండు రాతి ఏనుగుల విగ్రహాల అలంకరణ, కళ్యాణ మండపానికి నూనె వేయడం రూ.75,000లు,అద్దె ప్రాతిపదికన కళ్యాణమండపం మరియు పర్ణశాల (1,32,516 స్క్వేర్‌ఫీట్స్) వద్ద ఎం.ఎస్. పెండళ్ళను ఏర్పాటు చేయడం మరియు తొలగించడానికి రూ.980,000లు, గోదావరి ఘాట్, పర్ణశాల మరియు కళ్యాణ మండపం, ప్రధాన ఆలయం వద్ద తాత్కాలిక లైటింగ్ ఏర్పాటుకై రూ.1,735,000లు కళ్యాణ మండపం ప్రాంతంలో వెలుపల ఎల్ఈడీ స్క్రీన్‌లు, సీసీ కెమెరాల ఏర్పాటు రూ .972,000లు, ఎయిర్ కండిషన్ సిస్టమ్ (50టీ ఏ.సీ) మరియు ఎడారి కూలర్లు (70) అందించడం అద్దె ప్రాతిపదికన కళ్యాణ మండపం ప్రాంతానికి రూ.857,000ల వ్యయం అంచనా వేయగా మొత్తం రూ.1,23,49,000లకు దేవస్థాన అధికారులు పేర్కొన్నారు.

# శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

<u>*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*</u>



జిల్లా ఎస్సీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో గ్రూప్2, 3, 4 పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఎస్సీ అభ్యర్థుల కోసం అందిస్తున్న ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారిణి అనసూయ అన్నారు. కొత్తగూడెం అంబేద్కర్ భవన్‌లో శిక్షణా తరగతులను బుధవారం నాడు ఆమె ప్రారంభించారు. ప్రతీ విద్యార్థికి రూ.70 భోజనం కోసం కేటాయిస్తున్నారని అన్నారు. 90 రోజుల పాటు ఈ కోచింగ్ నిర్వహించనున్నారని, దీనికి సంబంధించి మెటీరియల్ కూడా అందిస్తాన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, పరిమితమైన వంద సీట్లు మాత్రమే ఉంటాయని అన్నారు. ఏఎస్‌సీడబ్ల్యూ రాంమూర్తి, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రఫిక్ పాషా మృతదేహాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

<u>*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:*</u>



తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ కార్యదర్శి షేక్ రఫిక్ పాషా(55) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు రఫిక్ పాషా మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యం బాబు, కో ఆప్షన్ సభ్యులు జావీద్ పాష, యుసఫ్ షరీప్, ఎడ్ల శ్రీను, వట్టం రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

# హాత్‌సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్న ఎడవల్లి

<u>*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*</u>

భద్రాచలంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న హాత్‌సే హాత్ జోడో యాత్రలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య అధ్యక్షతన యాత్ర విజయవంతంగా జరిగిందని ఎడవల్లి చెప్పారు. నియోజకవర్గం నుంచి భారీ జన సేకరణతో యాత్రలో పాల్గొని కార్యకర్తలు, నాయకులు, అభిమానుల నడుమ ఎడవల్లి కృష్ణ నడిచారు. కొత్తగూడెం నియోజకవరనగ ప్రజలకు ఒకే పిలుపు ఇచ్చానని, 1200 నుంచి 1500 మంది వరకు ఈ యాత్రకు రావడం చాలా సంతోషంగా ఉందని, పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, ఆంతోటి పాల్ పాల్గొన్నారు.



# బంజారాలు తమ సాంప్రదాయాలను ముందు తరాలకు కానుకగా ఇవ్వాలి

## -సర్పంచ్ భూక్యా భారతి

<u>*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*</u>



బంజారాలు తమ సాంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా ముందు తరాలకు కానుకగా ఇవ్వాలని సర్పంచ్ భూక్యా భారతి అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద సేవాలాల్ మహారాజ్ 283వ జయంతిని గురువారం లంబాడాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానిక పూలమాల వేసి బోగ్ బండారు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ .. సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ ఆరేళ్ళ బాలుడిగా ఉన్నప్పుడే వారసత్వంగా వస్తూ ఉన్న పశువులను పోషణను వృత్తిగా స్వీకరించారని, లంబాడీలను తరతరాలుగా గుర్తు ఉండే విధంగా మేరామ తల్లిని ఎదిరించి తన సాధన కొరకు గిరిజనులకు ఆదర్శంగా నిలిచిన సేవాలాల్ మహరాజ్ లంబాడీలు తమ ఆరాధ్యదైవంగా కొలుస్తారని అన్నారు. భూక్యా సీతారాములు నాయక్, భూక్యా నరసింహనాయక్, బానోత్ హుస్సేన్‌నాయక్, భూక్య సేవాలాల్‌నాయక్, భూక్యా వెంకట్‌నాయక్, తేజావత్ విద్యాసాగర్, భూక్య వంశీరాథోడ్, గాంధీ, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు

## -బట్టా విజయ్‌గాంధీ

<u>*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*</u>

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్రకు స్పూర్తిగా తెలంగాణ ర్పదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ఛీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గంలో వేలాదిమందితో దండుకట్టి విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మండల కమిటీ యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులతో, మద్దతు తెలిపిన వివిధ పార్టీల నాయకులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ యువనేత బట్టా విజయ్‌గాంధీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



# కల్వర్ట్ సమస్యపై అధికారుల దృష్టి

<u>*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*</u>



మారాయిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనుల్లో కల్వర్ట్ నిర్మించాల్సిన స్థలంలో నిర్మించకుండా పనులు చేస్తున్న విషయంపై బిఆర్ఎస్ నాయకులు సంబంధిత అదికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ పార్టీ మండల అద్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడు అపకా వీర్రాజు, మరికొంతమంది నాయకులు మారాయిగూడెం గ్రామాన్ని బుధవారం సందర్శించి స్థానికుల వద్ద వివరాలు సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు కల్వర్ట్ నిర్మాణ ఆవశ్యకతపై మండల నాయకత్వానికి తెలిపారు. దీంతో మండల అద్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ .. కల్వర్ట్ నిర్మించాల్సిన స్థలంలో నిర్మించకపోతే వర్షాకాలంలో వరద ఇండ్లలోకి వస్తుందని కొత్తగా నిర్మిస్తున్న డబుల్ రోడ్డు కూడా శిథిలావస్థకు చేరుకుంటుందని, ప్రజలకు రానున్న రోజుల్లో ఇబ్బంది కలగకుండా కల్వర్ట్ నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన ఉన్నతాధికారులు నూతన కల్వర్ట్‌ను నిర్మించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, ప్రచార కమిటీ అధ్యక్షుడు దామెర్ల శ్రీనివాసరావు, కొత్త మల్లేష్, పొడియం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.




# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు

### అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్

### వీడియో కాన్ఫరెన్స్ తహశీల్దార్లతో

### అదనపు కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** రెవిన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐడీవోసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లతో రెవిన్యూ సంబంధ విషయాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజల నుండి వచ్చే ధరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అన్నారు. ధరణి టీఎం 33 మాడ్యూల్ ధరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి క్షేత్ర తనిఖీలు పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. జీవో నెం. 58,59లపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలని, చెల్లింపు మొత్తం వాయిదాల్లో చెల్లించే విధంగా చైతన్య పరచాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తిగు చోట్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాధీముబారక్ పథకం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన అన్నారు. మీ సేవా పెండింగ్ మాడ్యూల్స్‌కు సంబందించి చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూముల అక్రమణలను ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తొలగించాలన్నారు. నేషనల్ హైవేలో రోడ్డు సైడ్ నిర్మాణాలను తనిఖీలు చేసి నివేదిక సమర్పించాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉన్న లే అవుట్లను గుర్తించి నివేదిక సమర్పించాలన్నారు. లోకాయుక్త, హెచ్ఆర్సీ తదితరులపై నివేదికలు సమయంలోగా సమర్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాద్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శ్రీనివాసులు కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరిటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటింకి కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు పంపిణీ

### రాష్ట్ర రవాణా శాఖ

### మంత్రివర్యులు పువ్వాడ

### అజయ్‌కుమార్



**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** 18వ డివిజన్ శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 10లో బుధవారం కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్‌కుమార్, నగర మేయర్ పూనుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయకుమార్, ఎఎంసీ ఛైర్మన్ శ్వేతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడపు లక్ష్మీమనోహర్‌రావు, కొలనుపాక శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, కమర్తపు నాగేశ్వరరావు, పరమేశ్వరరావు, రాజభూపాల్‌రెడ్డి, సుజాతరెడ్డి, దామాల ప్రరసాద్, పొన్నం శ్రీనివాసరావు, పుట్ట రామ, మురళి, డివిజన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**– 21వ డివిజన్ పరిధిలో....**

23వ డివిజన్ పరిధిలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా బుధవారం కళ్యాణలక్ష్మీ, షాధిముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ది పనులు చేస్తూ ఉంటామని తెలంగాన రాష్ట్రంలో ఖమ్మం జిల్లాను మొదటి వరుసలో ఉంటుందని అన్నారు. పేద ఇంటికి కష్టం వచ్చినా అందుకుంటూ అండగా ఉంటానని చెప్పారు. డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్, మేయర్ ఎన్ నీరజ, బచ్చు విజయ్‌కుమార్, నాయకులు నాగరా జు, ఇలియాస్ పాష, జాయి ప్రకాష్, అజుషేక్ కరీముల్లా, సలీం, ఝాన్సీలక్ష్మీ, జీవీవీఐ నర్సింహారావు, పాల్గొన్నారు.

# టీ ఐపాస్ దృవీకరణలు నిర్ణీత సమయంలోగా జారీ చేయాలి

### అదనపు కలెక్టర్ ఎన్

### మధుసూదన్



**ఖమ్మం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** టీ ఐపాస్ అనుమతులను సంబంధించి శాఖల నుండి ఇచ్చే దృవీకరణలు నిర్ణీత సమయంలోగా జారికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐడీఓసిలోని సమావేశ మందిరంలో అధికారులతో టీఎస్ ఐపాస్ అనుమతులు, టీ ప్రైడ్, పీఎంఇజీపీ పథకాల అమలుపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... టీఎస్ ఐపాస్‌లో 21యూనిట్ల స్థాపనకు వివిధ అనుమతుల నిమిత్తం 36దరఖాస్తులు వచ్చినట్లు, 14యూనిట్లకు సంబందించి, న18అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. 5యూనిట్లు తిరస్కరణకు గురికాగా, మిగతా యూనిట్ల పరిశీలన వివిధ స్ధాయిలో ఉందని ఆయన అన్నారు. రూ. 33.70కోట్లు పెట్టుబడితో ఇట్టి యూనిట్ల స్ధాపనతో 247మంది ఉపాధి పొందనున్నారని ఆయన తెలిపారు. టీ ప్రైడ్ పథకం క్రింద 20యూనిట్ల స్ధాపనకు రూ. 64,09,833లు సబ్సిడీ క్రింద మంజూరు చేసినట్లు, ఇందులో ఎస్టీలు 13మంది, ఎస్సీలు 7గురు ఉన్నట్లు ఆయన అన్నారు. పీఎంఇజీపీ క్రింద 44యూనిట్లకు సంబంధించి రూ. 2.32కోట్ల మార్జిన్ మనీకి సంబంధించి అభ్యంతరాలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జీఎం ఇండస్ట్రీస్ అజయ్‌కుమార్, ఎల్డిఎం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో కిషన్‌రావు, అధికారులు, ట్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటేలో గోల్డ్‌మెడల్ సాధించిన త్రివేణి విద్యార్ధిని



**ఖమ్మం విద్యావిబాగం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యూరో ఏసియా కరాటే చాంపియన్ షిప్‌లో త్రివేణి పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న నిమ్మల జ్ఞానశ్రీకి కాటా, కమిటీ విభాగంలో 2బంగారు పతకాలు సాధించింది. ఈ నెల 11,12వ తేదీల్లో నిర్వహించిన ఈ పోటీల్లో జూనియర్ విభాగంలో పాల్గొని 2బంగారు పతకాలు సాధించింది. ఈ సందర్భంగా విజేతైన విద్యార్ధిని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, త్రివేణి పాఠశాల సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, ఇతర సిబ్బంది విద్యార్ధిని అభినందించారు.

# బిక్కుమళ్ళని మర్యాదపూరక్వంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**



గాంధీ చౌక్ ఖమ్మం ప్రభుత్వం జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన మన ఆర్యవైశ్య ప్రముఖులు సేవా తత్పరుడు అధ్యాత్మికవేత్త సరస్వతి పుత్రుడు బిక్కుమళ్ళ అరుణ్‌కుమారని మర్యాదపూర్వకంగా లిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని తెలంగాణ రాష్ట్రిష ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దంశెట్టి శ్రీకాంత్, పళ్ళపోతు ప్రసాదు, దేవిశెట్టి కిషోర్‌కుమార్, వేముల సుదీర్‌బాబు, చెడే జనార్ధన్, అధ్యక్షులు వెల్లంపల్లి వెంకటసుబ్బారావు, అధ్యక్షులు వెల్లంపల్లి వెంకట సుబ్బారావు, కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఏవోగా బాధ్యతలు చేపట్టిన కారుమంచి శ్రీనివాసరావు

### శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అద్యక్ష కార్యదర్శులు ఎండీ హకీమ్, దాసరి వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఏవోగా బాధ్యతలు చేపట్టిన కారుమంచి శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షులు బి రామారావు గౌడ్, కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు, బాబురావు, వెంకటేశ్వర్లు, జానీమియా, టీ పంతులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

**-మణుగూరు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జేవీ రమణ**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:*




ప్రతి ఒక్కరు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని మణుగూరు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జేవీ రమణ అన్నారు. ఆయన బుధవారం పీకే ఓసీ విభాగం ఆధ్వర్యంలో పీకే ఓసీ–2 ఆవరణలో జరిగిన సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్, స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్‌లో కార్మికులకు నిర్వహించిన రక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గనిలో పని ప్రారంభించడానికి ముందు ఏదైనా ప్రమాదం పొంచి ఉందా ? అనే అంశంపై క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు రాయుడు, బి.శంకర్, మదార్‌సాహెబ్, భాంగ్య, నాగేంద్ర, బాబ్జీ, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, సుకుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేత

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కారుణ్య నియామకాల్లో భాగంగా ఐదుగురు అభ్యర్థులకు కారుణ్య ఉద్యోగ పత్రాలను బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం డి.రాంచందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, పీకే ఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, డీజీఎం(పర్చస్) శ్రీనివాసమూర్తి, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ నాయకులు కాపా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:*



శుభకార్యాలకు 10 శాతం రాయితీతో ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇవ్వబడునని మణుగూరు ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ టి.స్వామి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. పెళ్లిల సీజన్ దృష్టిలో పెట్టుకుని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు 10 శాతం రాయితీతో అద్దెకు బస్సులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముందస్తుగా ఎలాంటి నగదు డిపాజిట్ అవసరం లేదన్నారు. శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులు అద్దెకు కావాల్సిన వారు టీఎస్ఆర్టీసీ అధికారిక వైబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చునని, డిపోలో సంప్రదించాలని ఆయన కోరారు.

# అన్ని గనుల వద్ద డస్ట్ నివారణకు చర్యలు తీసుకోవాలి

**-సింగరేణి కార్మికుల ప్రాణాలతో చెలగాటం**

**-టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**



*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కేసీహెచ్‌పీతోపాటు అన్ని గనుల వద్ద దుమ్ము, దూళి నివారణకు చర్యలు తక్షణమే తీసుకోవాలని టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం కేసీహెచ్‌పీ నందు జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని కేసీహెచ్‌పీ వద్ద వస్తున్న దుమ్ము, దూళితో పని చేస్తున్న కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారని యాజమాన్యం డస్ట్ నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే అనేక మార్లు యాజమాన్యాన్ని కోరడం జరిగిందన్నారు. అయినప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్య దోరణి, అధికారుల పర్యవేక్షణ లోపంతో సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. తక్షణమే ఏరియా అధికారులు డస్ట్ నివారణ చర్యలు చేపట్టకపోతే ఆందోళనలు తప్పవని ఆయన హెచ్చరించారు. పని ప్రదేశాల్లో విపరీతమైన దుమ్ము, దూళి వ్యాపించడంతో కార్మికులు శ్వాసకోశ వ్యాదుల బారినపడి ఆసుపత్రి పాలై ఆర్థికంగా నష్టపోతున్నారని, ఏరియా అధికారులు కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించడంలేదని అన్నారు. బొగ్గు రవాణ, ఉత్పత్తి, లాభాల్లో ఫలితాలు సాధిస్తున్నప్పటికీ కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ లేదని, ఏరియా అధికారుల తీరుపై మండిపడ్డారు. తొలుత టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో డివైజీఎం(కేసీహెచ్‌పీ) సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రయ్య, కాపా శివాజీ, సీహెచ్‌వీ రెడ్డి, బానోతు కృష్ణ, సీహెచ్ అశోక్, బాలాజీ, శంకర్, వెంకట్రావ్, ముత్యం, డీవీ తదితరులు పాల్గొన్నారు.

## నాగులమ్మ భక్తి గీతాలు సీడీ ఆవిష్కరించిన ఎంపీపీ

*పినపాక, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని అమరారం గ్రామంలో వెలసిన శ్రీనాగులమ్మ తల్లి మహాజాతర భక్తి గీతాల సీడీని ఎంపీపీ గుమ్మడి గాంధీ బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. గ్రామంలో 65 సంవత్సరాల పూర్వం వెలసి కొలువై ఉన్న శ్రీనాగులమ్మ చరిత్ర మహిమలను ప్రముఖ ప్రజా కళాకారుడు సిద్దెల హుస్సేన్ రచన చేసి ఆలపించిన గీతాలు సీడీని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఆదివాసీ సాంస్కృతి, సాంప్రదాయాలు వెల్లివిరిసేలా పాటలను రూపొందించిన ప్రముఖ కళాకారుడు సిద్దాల హుస్సేన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. జాతరలు నిర్వహించే దేవరబాలు నిత్యం అత్యంత భక్తి శ్రద్దలతో అమ్మ వార్ల సేవలు నిర్వహించాలని కోరారు. స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి నరసింహారావు, ఎంపీటీసీ ఖాయం శేఖర్, ఆదివాసీ జేఏసీ అధ్యక్షులు తోలెం శ్రీనివాస్, పర్షిక రాములు, ఆలయ దేవర బాల కురుసం నాగార్జున, గ్రామప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి యాత్రను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

*అశ్వాపురం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*

టిపిసిసి అధ్యక్షులు,మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను మండలంలో జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య కృతజ్ఞతలు తెలిపారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం రాత్రి మండలానికి చేరుకున్న రేవంత్‌రెడ్డి రెండురోజులు ఇక్కడే బసచేసి,అశ్వాపురం,మణుగూరు మండలాలలో పర్యటించారని,యాత్రలో ఆయనకు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి అనూహ్యస్పందన లభించిందన్నారు.



మండలంలో యాత్ర జరుగుతున్నప్పుడు సీపీఐ మరియు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఎర్రచొక్కాలు ధరించి యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని వారికి ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలిపారు.తన హయాంలో జోడో యాత్ర కొనసాగడం మరచిపోలేని సంఘటనగా పేర్కొన్నారు.

# వైభవంగా శ్రీదేవీ సడాలమ్మ జాతర

**-వడియాల సంకా వంశస్తుల ఆధ్వర్యంలో శ్రీదేవీ సడాలమ్మ జాతర నిర్వహణ**

*పినపాక, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో గల పాతగుడి ఆవరణలో వడియాల, సంకా వంశీయుల ఆధ్వర్యంలో వారి పూర్వీకుల నుండి శ్రీదేవీ సడాలమ్మ జాతర కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. శ్రీదేవీ సడాలమ్మ జాతరను ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహిస్తూ అత్యంత భక్తిశ్రద్దలతో అమ్మవార్లకు పూజలు, మొక్కులు చెల్లిస్తారు. జాతర జరిగిన ఐదు రోజులు అమ్మవార్లకు నిత్యపూజలతో, అన్నదాన కార్యక్రమాలతో మొక్కులు చెల్లిస్తూ భక్తులతో కిటకిటలాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. జాతర కార్యక్రమంలో వడి యాల, సంక వంశానికి చెందిన కుటుంబసభ్యులు కలిసి నిర్వహిస్తారు. వారి పూర్వీకుల నుండి వస్తున్న ఆచార సాంప్రదాయాలను ఇప్పటికే కొనసాగిస్తూ జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. జాతర ఫిబ్రవరి 14న మంగళవారం మండమేలుగడంతో మొదలై భక్తులతో పూజలు అందుకుని తిరిగి 18న శనివారం అమ్మవార్లు గద్దెల నుండి వనంకు తరలిపోవడంతో పూర్తవుతుంది. ఫిబ్రవరి 15 బుధవారం పగిడిద్దరాజు గద్దె ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతిష్ట కార్యక్రమాన్ని బచ్చు నాగేశ్వరరావు, సరోజిని, సందీప్, శోభారాణి, సాగర్‌రూపశ్రీ, సంపత్, సంగీత దంపతులు చేతులమీదుగా నిర్వహించారు. 16 గురువారం రోజున నిండుజాతర వన దేవతలు వనం నుండి తీసుకువచ్చుట, 17 శుక్రవారం రోజున అమ్మవార్లకు మొక్కులు చెల్లింపులు, 18న శనివారం అమ్మవార్లు గద్దెల నుండి తిరిగి వనంకు తరలివెళ్ళడం పూర్తవుతుంది. జాతర కార్యక్రమంలో పాల్గొనే భక్తులందరికి అన్నదాన కార్యక్రమంను లక్ష్మీ, విజయలక్ష్మీ, వజనేపల్లి కృష్ణమూర్తిల జ్ఞాపకార్థం ఆయన కుమారులు శ్రీధర్, కవిత దంపతులు సహకారం అందిస్తున్నారని జాతర నిర్వాహకులు తెలిపారు. శ్రీదేవీ సడాలమ్మ జాతరకు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల అనుగ్రహానికి పాత్రులు అవ్వాలని, జాతరను విజయవంతం చేయాలని, జాతర నిర్వాహకులైన వడియాల, సంక వంశస్తులు కోరుతున్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

టేకులపల్లి,ఫిబ్రవరి15,(ప్రభాతవార్త): గిరిజనుల ఆరాధ్యదైవం సంత్‌శ్రీసేవాలాల్ 284జయంతి ఉత్సవాలు బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. టేకులపల్లి శివారులోని సేవాఘడ్ ప్రాంగణంలో ఉన్న సేవాలాల్





మహారాజ్, జగదాంబ భవాని దేవాలయం,గోల్యాతండా సమీపంలోని సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నడుమ ఉత్సవాలు మొదలైయ్యాయి.ప్రత్యేక పూజలు నిర్వహించి బోగ్ బండారో కార్యక్రమం మండల వ్యాప్తంగా గిరిజన గ్రామాల్లో నిర్వహించారు. ఉదయం నుండే మండల నలుములలా గ్రామాల నుండి గిరిజనులు సేవాలాల్ దర్శనానికి బారులు తీరారు. తమను తమ గ్రామాన్ని సల్లంగా చుడాలని గిరిజనుల వేడుకున్నారు. గోల్యాతండా సమీపంలోని సేవాలాల్ ఆలయంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలకు నిర్వహకులు బారీ ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా వేరు వేరుగా పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని అందరికీ ఆరాధ్యుదేనని అన్నారు. గిరిజనులకు దశ దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం విశిష్టతలను తెలియజేయడానికిఏ సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్ర కారులు చెబుతారని అన్నారు. బంజారా జాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి



పూనాదులు వేశారని, దీంతో సంత్‌శ్రీ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో ఇంకెక్కడా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా జరపడంలేదని ఇది మన రాష్ట్ర గొప్పతనమని ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్‌లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 కోట్ల రూపాయలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా సేవాలాల్ బంజారా భవనానిన సీఎం కేసీఆర్ నిర్మించారని, తెలంగాణలోని అన్ని కులాలు, మతాలకు సమానంగా గౌరవిస్తూ సాంప్రదాయాలను, ఆచారాలను సీఎం కేసీఆర్ కాపాడుతున్నారని తెలిపారు.తండాలను గ్రామ



పంచాయతీలుగా చేసి తండాలను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఉదయం నుండి పూజలు నిర్వహించిన బంజారాలు సాయంకాలం గోల్యాతండా సర్పంచ్ బోడ నిరోషా మంగీలాల్, ఇల్లెందు ఏరియా సింగరేణి జీఎం లక్ష్మీనారాయణ, జడ్పీటీసీ లక్కినేని సురేందర్‌లు పాల్గొన్ని బోగ్‌బండారో కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు సేవాలాల్ నిర్వహకులు ఆలయ కమిటీ చైర్మన్‌లు భూక్య గన్ననాయక్, ఇస్లావత్ నామానాయక్‌లు ప్రత్యేక ఏర్పాట్ల నడుమ సేవాలాల్ దర్శనం కల్పించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, పలువురు గ్రామ పెద్దలు, నాయకులు, సీఐ ఇంద్రాసేనరెడ్డి, ఎస్సై రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవయదానం.. మహాదానం..

ఇల్లెందు, ప్రభాతవార్త : అవయవదానం మహాదానమని హైదరాబాద్ కిమ్స్, ఖమ్మం ప్రశాంతి ఆస్పత్రి ప్రతినిధులు సంజీవ్, విజయ్, జీవన్‌ధాన్ ప్రతినిధి ఎం.మహిపాల్ తెలిపారు. ఇల్లెందు నియోజక వర్గంలోని టేకులపల్లి మండలం బోడు పంచాయతీ పరిధిలోని లక్ష్యాతండాకు చెందిన ముప్పారపు రవికుమార్‌రెడ్డి (39)కి ఈనెల 3న బ్రెయిన్‌డెడ్ అయింది. హైబీపీ వచ్చి అనారోగ్యానికి గురికావడంతో మొదట ఖమ్మం, ఆ తర్వాత హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. బ్రెయిన్‌డెడ్ కావడంతో ఆయన అవయ



వాలను ఇతరులకు ఇచ్చి మరోకొంత మంది ప్రాణాలను కాపాడాలని కోరడంతో రవికుమార్‌రెడ్డి భార్య సునీత, కుమార్తెలు ప్రజ్ఞ, హాసినిలు ఒప్పుకున్నారు. వెంటనే జీవన్‌దాన్ ప్రతినిధులకు సమాచారం ఇవ్వడంతో రవికుమార్ రెడ్డికి చెందిన రెండు కిడ్నీలు, లివర్‌ను మొత్తం మూడు అవయవాలను తీసుకొని మరో ముగ్గురు వ్యక్తులకు అమర్చడం జరిగిందని, కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో రవికుమార్‌రెడ్డి మృతి చెంది మరో ముగ్గురు వ్యక్తులకు ప్రాణదానం చేశారని కొనియాడారు. బుధవారం లక్ష్యాతండాలో రవికుమార్‌రెడ్డి దశదిన కర్మలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ఇంటివద్ద అవయవదాన పత్రాన్ని ఆయన కుతుళ్లకు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు వస్తే మరికొంత మంది బతికి బయట పడతారని, ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. అవయవదానం చేసేందుకు ముందుకొచ్చిన కుటుంబ సభ్యులను వారు అభినందించారు.

# ఎనుకట పంట కాల్వ లుండేవట!

## పరకాలలో అవి కనుమరుగు!!

## ఆ నాలాలు ప్రజలతో మాయం

(పరకాల-ప్రభాతవార్త)

విస్తరుస్తున్న పరకాలలో కబ్జాదారులు మితిమీరి పోయారు.కాదేది కబ్జాకనర్హం అన్న చందంగా చెరువు శిఖాలను,ఆ చెరువుకు సంబంధించిన పంట కాలువలను సైతం బాహా ఆక్రమించేస్తున్నారు.పరకాల ప్రాంతంలో కొన్ని



చెరువుల కింద ఉన్న ఆయకట్టు భూములు విస్తరిస్తున్న నివాసాలతో కాలనీలుగా



మాత్రమే మిగిలి ఉన్నాయి. దామెర చెరువుకు సంబంధించిన ఐదు తూముల్లో మొదటి తూము సీఎస్ఐ రోడ్డుగా మారిందని నాటి పురప్రముఖులు చెబుతున్నారు. మిగతా నాలుగు తూముల పంట కాలవలు(నాలాలు) అడ్రస్ విలసిల్లుతున్నాయి.ఈ క్రమంలో ముందస్తుగానే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజకీయ నేతలు నామమాత్రపు ధర చెల్లించి ఆ భుములను ఖరీదు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తమ భూమి చెంతనే పంట కాలువకు కలుపుకొని డిమాండ్‌ను బట్టి అధిక ధరలకు ఆ భూమిని విక్రయిస్తున్నారు. అందులో భాగంగా దామెర చెరువుకు చెందిన ఐదు తూముల పంట కాలువలు(నాలాలు) రూపమే లేకుండా పోయాయి. పరకాల- హుజురాబాద్ ప్రధాన రహదారిలో దామెర చెరువు తూము నాళాలకు సంబంధించిన కల్వార్టులు కేవలం సాక్ష్యంగా లేకుండా ఆక్రమణతో రూపుమాపి పోయాయని వారు చెప్పున్నారు. నాళాలు కబ్జాకు గురి అవుతుండడం పట్ల ఇటీవల కాలంలో అధికమైందని పలువురు ఆరోపిపిస్తున్నారు. ఆక్రమణకు గురి అవుతున్న నాళాలను కాపాడాల్సిన రెవిన్యూ అధికారులు ఇండ్లద నిర్మాణానికి అనుమతులు ఇచ్చే పురపాలకులకు ఇదేమి పట్టదు, గడ్డి గాలికి పోతేనేమి? వడ్లు వానకు పోతేనేమి? అన్న చందంగా ఆక్రమ నిర్మాణాలకు బేషరుతుగా పర్మిషన్లు ఇవ్వడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు.




## అమ్మాయమ్మా చిత్రపటానికి నివాళి



టేకులపల్లి,ప్రభాతవార్త: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పూనెం అమ్మాయమ్మ దశదిశ కార్యక్రమానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ఉమ్మడి జిల్లా నియోజకవర్గ మండలనాయకులు, పిఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు తదితరులు చిత్రపటినికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కోయగూడెం సర్పంచ్ పూనెం ఉమా సురేందర్ దంపతులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సింగరేణి గిరిజన ఉద్యోగుల ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలు



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకల్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇల్లెందు సెవెన్‌లోని సింగరేణి ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ బోగ్ బండారో కార్యక్రమం నిర్వహించి పూజలు చేశారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, సింగరేణి ఏఎస్‌వో శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ సభ్యుడు, జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వెంకట్రాం, ఉపేందర్, ఇల్లెందు ఏరియా ప్రెసిడెంట్ వాంకుడోత్ కిషన్‌నాయక్, వైస్ ప్రెసిడెంట్ బానోత్ రవినాయక్, ఎల్.ఈర్యానాయక్, ఎం.హరినాయక్, భూక్యా బాలాజి, భట్టు రవి, ఎల్.బాలకిషన్, వీరన్న, ఎంటెక్ మహేందర్, నీలం రాజశేఖర్, అజ్మీర నాగేంద్ర, మాంజానాయక్ పలువురు సింగరేణి గిరిజన ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్స్‌కు కౌన్సెలింగ్

ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు ఆదేశాను సారం బుధారం ఎస్‌వోటూ జీఎం కార్యాలయంలో ఏరియా ఉద్యోగులకు ఎ-టైప్, బి-టైప్ క్వార్టర్లకు



కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో ఫ్రెష్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించారు. ఈ సందర్భంగా ఎస్‌వోటూ జీఎం మల్లారపు మల్లయ్య మాట్లాడుతూ హాజరై అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. క్వార్టర్ ఎలాట్‌మెంట్ కమిటీ పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వార్టర్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్నలు పాల్గొన్నారు.

# ఈ పైపులైన్లు అధికారికంగా తరలుతున్నాయా....?

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :

2016 లో నాటి ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి పదవీకాలంలో నాడు సత్తుపల్లి శాసనసభ్యులుగా ఉన్న జలగం వెంకట్రావు ప్రణాళిక మేరకు రుద్రంకోట ఎత్తిపోతల పథకం కోసం నాడు మెగా పైపులైన్లు తయారు చేయించి వాటిని అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంటలో వేల కోట్ల రూపాయలతో పైపులు తయారు చేయించడం జరిగింది. వాటిని దమ్మపేట మండలంలోని గండిముత్యాలమ్మ పరిసర ప్రాంతాలలో రహదారి వెంబడి ఈ పైపులను నాడు భద్రపరిచారు. ఒకోక్క పైపు వైశాల్యంలో నుండి సునాయసనంగా చిన్నకారులు కూడా వెళతాయని ఆనాడు ప్రత్యేకంగా కొంతమంది చూడటానికి తరలివెళ్లిన పరిస్థితి. అట్టి పైపులు దిక్కులేకుండా రోడ్డుకు ఇరువైపులా ఉండటంతో వాటిలో గతంలో కొన్ని మిస్టరీకథనాలు కూడా వెలుగుచూశాయి. నాడు



అట్టిపైపుల ద్వారా గోదావరి నీళ్ళు రుద్రంకోట ఎత్తిపోతల పథకం ద్వారా వేంసూరు, మర్లపాడు ,దమ్మపేట, గండుగులపల్లి, అంకంపాలెం, సత్తుపల్లి తదితర ప్రాంతాలకు తరలివస్తాయని ప్రణాళికలు రూపకల్పన చేసి వేలకోట్ల రూపాయలను వృధా చేశారనే ఆరోపణలు వచ్చిన మాట వాస్తవం ఐనప్పటికీ, ప్రస్తుతం అట్టి పైపులు పట్టపగలే రహదారిపై తరలివెళుతున్నాయని కొందరు స్థానికులు చర్చించుకుంటున్నారు. తాజా గా గండి ముత్యాలమ్మ వైపు నుండి మండలంలోని పట్వారిగూడెం ప్రధాన కూడలి వద్ద నుండి తరలివెళ్ళడం గమనించిన స్థానికులు చర్చించుకున్నారు. ఇట్టి పైపులు అధికారికంగా తరలుతున్నాయా...? లేక అడిగే వారు ఎవరూ లేరని అందుకు సంబందించిన వారెవరైనా తరలిస్తున్నారా...? అనేదానికి స్థానికులకు సమాదానం లభించడం లేదు. ఇట్టి పైపులు తరలడం ఇదే మొదటిసారి కాదని, గతంలో రెండు పర్యాయాలు పట్వారిగూడెం సమీపంలో చూసినట్లు స్థానికులు వివరించారు. ఐతే ఇవి మన మండలం లోని తిరుమలకుంట రహదారిలో వృధాగా వేసినవా...? లేక మరెక్కడి నుండైనా తరలిపోతున్నాయా...? అనే విషయాలపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంబందిత అధికారులు ఈ విషయమై ఆరా తీయాలని ప్రజలు కోరుతున్నారు.

# శివరాత్రికి ముస్తాబౌతున్న శైవ క్షేత్రాలు

దమ్మపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

ఈనెల 18వ తేదీన జరుపుకునే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పలు శైవ క్షేత్రాలు సిద్ధమౌతున్నాయి. మండల పరిధిలోని నాచారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ జగదాంబ సమేత శంకరగిరి జయలింగేశ్వర స్వామి దేవాలయం, ముష్టిబండ సమీప శ్రీ భువనసుందరి సమేత దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం, మండల కేంద్రం దమ్మపేటలోని అన్నపూర్ణసమేత విశ్వేశ్వర ఆలయంలో, వడ్లగూడెంలో స్వయంభుగా వెలసిన దుర్గామల్లేశ్వరస్వామి గట్టు ఆలయంలో, గుర్వాయిగూడెం గ్రామ సమీపంలో గల కాకతీయుల కాలంనాటి అతి పురాతన కాలంనాటి దుర్గేశ్వరస్వామి ఆలయం, దమ్మపేటలోని



గాయత్రీ ఆశ్రమంలో గల అరుణాచలేశ్వరస్వామి వారి ఆలయంలో వేడుకలకు సిద్ధంచేస్తున్నారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని ఆయా దేవాలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎమె మ్మెల్యే మెచ్చాకు ఆహ్వాన పత్రిక:

మండల కేంద్రం దమ్మపేట శివాలయంలో జరిగే శివరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుకు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. బుధవారం మెచ్చా స్వగ్రామమైన తాటిసుబ్బన్నగూడెం వెళ్ళి మహాశివరాత్రి మహోత్సవానికి రావల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహారం పంపిణీ

దమ్మపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణీలకు, చిన్నారులకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పోషకాహారంతో కూడిన మిల్లెట్ మీల్స్‌ను బుధవారం ప్రారంభించారు. మండలంలోని మల్లారం, మల్కారం సెక్టార్ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిపి సోయం ప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావులు పాల్గొని గర్భిణీలకు, బాలింతలకు వీటిని పంపిణీ చేశారు. ప్రతీ బుధవారం, శనివారం కేంద్రం పరిధిలోని వారికి వీఇని పంపిణీ చేయడం జరుగుతుందని ఐసిడిఎస్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీదేవి,



సాలమ్మ, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

## -ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

రాష్ట్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలు కుటుంబాలకు పార్టీ భరోసాగా నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నల్ల బిక్షపతి ఇటీవల ప్రమాధవశాత్తు మృతి చెందగా పార్టీ నమూనా ప్రమాధ బీమా నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే హనుమకొండలోని ఆయన నివాసంలో బిక్షపతి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడి కుటుంబానికి నేనున్నానంటూ సీఎం కేసిఆర్ భరోసాగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. దీని వల్ల కార్యకర్తల కుటుంబాలకు ఎంతో కొంత పార్టీ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందన్నారు. అదేవిధంగా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తుందన్నారు. ప్రతి పథకాన్ని రాష్ట్రంలో ప్రజల ముంగిటకు తీసుకెళ్లిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్



మాత్రమేనని అన్నారు. అలాగే పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి



దమ్మపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

దమ్మపేటలో గల గిరిజన గురుకుల కళాశాలలో సంత్‌సేవాలాల్ 284వ జయంతి వేడుకను నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్ శ్యామ్‌కుమార్ సేవాలాల్ చిత్రానికి పూలమాల వేసి భోగ్ భండారో నిర్వహించారు. సేవాలాల్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరిస్తూ అందరూ సేవాగుణం కలిగి ఉండాలని అన్నారు. భవిష్యత్ తరాలకు సేవాలాల్ చేసిన మంచి పనులను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కమలాకరల్, బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక లావాదేవీలపై అప్రమత్తత అవసరం



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా పెరుగుతున్న తరుణంలో ఆర్థిక లావాదేవీలపై ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ఎస్‌బిఐ మేనేజర్ టి కృష్ణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆర్‌బిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా కౌన్సిలర్‌లు వి అంజిబాబు, డి చంటిల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు హాజరైన మేనేజర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పొదుపు సూత్రం పాటించి ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఓటిపిలను ఎవరికి చెప్పరాదని గోప్యత అవసరం అని అన్నారు. నిరక్షరాస్యతతో మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని కావున ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వీటిపై అవగాహన అవసరమని కావున విద్యార్థులు ఈ విషయలపై అవగాహన కలిగి ఉండి ఇతరులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాగర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు జెట్టివారిగూడెం వాసుల వినతి

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:



మండల పరిదిలోని జెట్టివారిగూడెం గ్రామస్థులు పోడు సమస్యపై స్థానిక తహశీల్దార్ విల్సన్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. అసలైన లబ్దిదారులకు భూమి దక్కేలా చూడాలని గ్రామానికి చెందిన జెట్టి భద్రమ్మ, నాంచారమ్మ, మిర్యాల సీతాదేవి, నాగమణి, కురసం చిన్నక్క తదితరులు తమ సమస్యను వివరించారు. తాము 20ఏళ్ళుగా భూమి సాగు చేస్తున్నామని కాగా ఇట్టి భూమికి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేస్తున్నారని తెలిసి ఇతరులు అటవీహక్కుల గ్రామ కమిటీతో కలిసి సుమారు 40మంది అర్హత లేకపోయినా దరఖాస్తులు పెట్టించి సర్వే చేయించుకున్నారని అన్నారు. ఇట్టి విషయమై పూర్తిస్థాయి విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

# సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలి





కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 15

సమాజంలో ఆచారాలు, సాంప్రదాయాలను పాటిస్తూ సంస్కృతిని పరిరక్షించాలని బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు గుగులోతు రమేష్ అన్నారు. కారేపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి ప్రత్యేకపూజలు చేసిన అనంతరం భోగ్‌బండారో కార్యక్రమం నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్త అని బంజారాల ఆరాధ్య దైవం సంస్కృుతి సాంప్రదాయాలను పరిరక్షించినట్లు చెప్పారు. భారతదేశంలో సుమారు పది కోట్లకు పైగా గిరిజన బంజారాలు సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారికంగా వేడుకలను నిర్వహిస్తుందని తెలిపారు. సేవాలాల తన పాటలు, రచనల ద్వారా జాగృతం చేయడానికి అనేక ప్రబోదాలను బోధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి బన్సీలాల్, మాజీ ప్రదాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మాజీ ఆత్మకమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, నాయకులు తోటకూరి పిచ్చయ్య, అడ్డగోడ అయిలయ్య, బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ మంగీలాల , రాంకిషోర్, మండల బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, తొడిదలగూడెం సర్పంచ్ కుమార్, పప్పుల నిర్మల, భాస్కర్ నాయక్, దోనీ, కోటేశ్, షఫీ, తొగర శ్రీను, ఆదెర్ల రామారావు, మాజీ సర్పంచ్ మత్రు నాయక్, కోటి, యర్రబెల్లి యుగంధర్, బానోతు వీరన్న (చక్రం), రావోజి తండా సర్పంచ్ పద్మామోహన్, ఎర్రబెల్లి శ్రీను, యుగంధర్ పాల్గొన్నారు.

# సంతు సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలి



వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:

వైరా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నందు బజారా, లంబాడాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైరా శాసనసభ్యులు ఆవుడ్యా రాములునాయక్ హాజరై మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని, వారు గొప్ప ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకుడని, అలాంటి మహోన్నతమైన వ్యక్తి గిరిజనుల కోసం, ఆదివాసుల కోసం వాళ్ళ యొక్క రక్షణ కోసం ఎన్నో విధాలుగా శ్రమించి కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వీరభద్రం, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, కౌన్సిలర్లు డాక్టర్ కోటయ్య, వనమా విశ్వేశ్వరరావు, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, రాష్ట్ర మిషన్ భగీరథ అధ్యక్షులు మద్దెల రవి, వైరా మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, షేక్ బీబాసాహెబ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేల్పుల మురళి, మండల ప్రధాన కార్యదర్శి అమరనేని మాధవరావు, పట్టణ నాయకులు ఏదునూరి శ్రీను, కర్నాటి హనుమంతరావు, మరికంటి సేవ, మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ సైదా, సర్పంచ్‌లు సాదం రామారావు, తాటిపూడి ఉప సర్పంచ్ సత్యానంద్, దాసరి శ్రీను, నాగార్జున పాల్గొన్నారు.

# నిరంతరంగా నిత్య ఉచిత అల్పాహారం

## మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత

వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిత్య ఉచిత అల్పాహారం వివిధ వార్డుల నందు గ్రామాల నందు ప్రజలకు అందిస్తున్నామని జిల్లా మహిళా కోఆర్డినేటర్, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత తెలిపారు. వైరాలోని 5వ మున్సిపాలిటీ వార్డులో గ్రంధాలయం దగ్గర ధాతలు మిట్టపల్లి శ్రీమన్నారాయణ, పద్మావతి దంపతులు అల్పాహారం అందించిన అనంతరం ధాతలతో కలిసి కౌన్సిలర్ సునీత మాట్లాడుతూ గత 23 రోజులుగా ధాతలు సహాయ సహకారాలతో ప్రతిరోజు అందిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు 200 మందికి నిత్య ఉచిత అల్పాహారం అందిస్తున్నామని నిరంతరం 60 రోజుల పాటు మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో అనేక చోట్ల ప్రతిరోజు క్లబ్‌లు ద్వారా అందిస్తున్నారని ఆమె తెలిపారు. ఇప్పటివరకు 2లక్షల మందికి పైగా ఈ నిత్య ఉచిత అల్పాహారం అందించారని తెలిపారు.



ప్రతిరోజు పట్టుదలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, కాటేపల్లి రామకృష్ణ, ఏపూరి రాజారావు, అక్కిశెట్టి రవితేజ, రాయపూడి నారాయణరావు, కొల్లా రాంబాబు, ఉడత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:

ఫిబ్రవరి25న కారేపల్లిలో జరిగే గిరిజన సంఘం ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా మూడవ మహాసభలు విజయవంతం కోసం రూపొందించిన ప్రచార కరపత్రాన్ని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ వైరా క్యాంపు ఆఫీసులో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమ కేంద్రం కారేపల్లిలో ఈ నెల25,26న గిరిజన సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, 25న జరిగే భారీ ప్రదర్శన ర్యాలీలో అందరూ పాల్గొనాలని కోరారు.

సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం పోరాడుతున్న గిరిజన సంఘం జిల్లా మహాసభలు విజయవంతానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 25న గిరిజన



సంస్కృతి సంప్రదాయాలతో జరుగు ర్యాలీలో అందరూ పాల్గొని ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఉసిరికాయలపల్లి గ్రామ సర్పంచ్ బానోతు బన్సీలాల్, బానోతు హరిచంద్, తేజావత్ కృష్ణకాంత్, బాదావత్ రమేష్, బానోతు చరణ్, ప్రసాద్, వైరా మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.




## సేవాలాల్ జయంతిలో పాల్గొన్న రామ్మూర్తి నాయక్



కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 15

సింగరేణి మండలం వాల్యాతండాలో మహాత్మా యూత్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో వైరా నియోజకవర్గ కాంగ్రెస్‌ఇంచార్జి దారావత్‌రామ్మూర్తినాయక్ పాల్గొన్నారు. బోగ్ బండారో కార్యక్రమాన్ని ప్రారంబించటంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బంజారాల్లో మూఢ నమ్మకాలు తొలగిపోయేలా జీవాలకు బదులు నైవేద్యాలతో పూజలు చేసేలా తన ప్రత్యేక బోధనలతో చైతన్యం తీసుకవచ్చారని అన్నారు. తండానే ఒక దేవాలయం అని అందులో ఉన్నవారంతా భక్తులేనని ప్రచారం చేసారన్నారు బంజారాల రక్షణకోసం ఆంగ్లేయులు, నవాబులను ఎదిరించి మంచి జీవన విదానాలు కల్పించారన్నారు ఈ సందర్భంగా యూత్ కమిటి ఆధ్వర్యంలో రామ్మూర్తి నాయక్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమీషనర్ శంకర్‌నాయక్, విజయాబాయి. పగడాలమంజుల, ఉసిరికాయపల్లి సర్పంచ బన్సీలాల్, లాలు నాయక్, గోపాల్‌నాయక్ ఇస్లావత్ హనుమ, గుగులోతు కిషన్, రాంప్రసాద్, బాలాజి, మోహన్, వెంకన్న,రాజేష్ పాల్గొన్నారు.



## 4వ రోజుకు చేరిన రైల్వే కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 15

సింగరేణి మండలం మాదారం డోలమైట్ మైన్ ముందు రైల్వే కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న నిరసన బుదవారం 4వరోజుకు చేరుకుంది. 26 రోజుల పనిదినాన్ని కల్పించటంతోపాటు కాంట్రాక్టు కారి ్మకుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 3 రోజులుగా మైన్స్ ముందు ఆందోళన చేస్తున్న విషయం విదితమే. కాంట్రాక్ట్ కార్మికుల సంఘాలు,యూనియన్ నేతల సమక్షంలో అగ్రిమెంటు చేయించాలని కోరుతూ సివిల్ ఇంజనీర్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి నరసింహారావు, ఎన్డీ మండల కార్యదర్శి వై ప్రకాష్, ఇఫ్టూ నాయకులు బాదావీతు, ఎస్కే ఖైరుద్దీన్, ఇబ్రహీం, జి రవికుమార్, హుస్సేన్,లక్ష్మీనారాయణ, కళావతి, ప్రసాద్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## వైరా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా మద్దెల రవి నియామకం



వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు భారత రాష్ట్ర సమితి వైరా పట్టణ అధ్యక్షుడిగా వైరా పట్టణానికి చెందిన మద్దెల రవికి నియామక పత్రాన్ని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. తనకు పట్టణ అధ్యక్షుడిగా నియమించినందుకు గాను వైరా

## శ్రీ సత్తెమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**సత్తుపల్లి, ఫిబ్రవరి 15,(ప్రభాతవార్త):** సత్తుపల్లి మండలం, రేజర్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి జాతర తిరునాళ్ల మహోత్సవ వేడుకలు గత మూడు రోజులుగా అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ సభ్యులు సండ్ర వెంకట వీరయ్య బుధవారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు ఘన స్వాగతం పలుకగా, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ, ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాంగణంలో నిర్మించిన పంక్షన్‌హాల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మకమిటీ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డా శంకర్‌రావు, సత్తుపల్లి టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.రఫి, మల్లూరు అంకం రాజు, మండల బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి భీమిరెడ్డి గోపాలరెడ్డి, చింతల సురేంద్రరెడ్డి, గొర్ల వెంకటరెడ్డి, గుర్రాల సురేష్., దేశిరెడ్డి భూమా నాగిరెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి, సోములు, మడికుంట్ల శ్రీనివాస్, ఖమ్మంపాటి రాంబాబు, నుమనమతి రెడ్డి సత్యనారాయణరెడ్డి, సీతారామిరెడ్డి, జక్కుల ప్రభాకర్, బొందల కోటేశ్వరరావు, కడారి శ్రీనివాసరావు, కనమతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మంపాటి శివయ్య, దేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చింతల బాలకృష్ణారెడ్డి, ఖమ్మంపాటి చెన్నారావు, యేసుబాబు, పొదిలి సర్వేశ్వరరావు, చెప్పాల కృష్ణ, కనమతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, దేశిరెడ్డి పెద్ద నాగిరెడ్డి, నాయుడు శ్రీను, పాలకుర్తి శ్రీను తదిరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు 'స్నాక్స్' పంపిణీ



**సత్తుపల్లి, ఫిబ్రవరి 15,(ప్రభాతవార్త):** వచ్చే నెలలో నిర్వహించనున్న పదవరతగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులకురాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు నుంచి స్నాక్స్‌ను అందించడానికి ఏర్పాటు చేసింది. పదవతరగతి పరీక్షలకు సిద్దపడుతున్న విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటం కోసం ప్రభుత్వం సాయంత్రం సమయంలో ఒక్కో విద్యార్థికి రూ. 15 విలువగల స్నాక్స్‌ను ఇచ్చేందుకు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పది విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రభుత్వం రూ. 10 కోట్లు వెచ్చిస్తుంది. సత్తుపల్లి మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో దాదాపు 600 మంది విద్యార్థినీ, విద్యార్థులకు బుధవారం స్నాక్స్‌ను మండలంలోని కిష్టారంహైస్కూల్ సొసైటీ చైర్మన్ మామిళ్లపల్లి కృష్ణయ్య, ఉప సర్పంచ్ కొలవనేని ధనుంజయ్, కాకర్లపల్లిలో ఎంఈఓ రాములు, సర్పంచ్ కంచర్ల రమాదేవి, నాగేశ్వరరావు, ఎన్టీఆర్ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు సరోజిని కౌన్సిలర్ షేక్ చాంద్‌పాషా,చైర్ పర్సన్ జానీబిలు మరియు పట్టణంలోని బాలికల మరియు బాలుర హైస్కూల్స్ లో గంగారం, సదాశివునిపాలెం, తుంబూరు,రేజర్ల తదితర జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, హెడ్ మాస్టర్‌లు మ రియు హెచ్ ఎంసీ చైర్మన్‌లు పాల్గొని విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఏసిపి రామానుజం

**సత్తుపల్లి, ఫిబ్రవరి 15,(ప్రభాతవార్త):**



కల్లూరు ఏసిపిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బొజ్జా రామానుజం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను బుధవారం మర్యాధ పూర్వకంగా కలి శారు. గత రెండు రోజుల క్రితం కల్లూరు ఏసీపీగా విధుల లో చేరిన రామా నుజం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను మర్యాధపూర్వకంగా కలిసి ఆయనకు మొక్కను బహుకరించారు.ఈ ఎమ్మెల్యే సండ్ర ఏసిపి రామానుజంకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శిథిలావస్థకు చేరుకున్న షాదీఖానాలను పునరుద్ధరించాలి



**పెనుబల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** పెనుబల్లి మండల ముస్లిం సోదరులు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను కలిసి శిథిలావస్థకు చేరుకున్న షాదీఖానాలను పునరుద్ధరించాలని కోరారు. షాదీఖానా ప్రస్తుత పరిస్థితిని వివరించి మెమోరాండం సండ్రకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మజీద్ సదర్ యాకుబ్‌భాషా, కోఆప్షన్ సభ్యులు గౌస్, ఎస్డి. బాబు, మజీద్ గౌరవ సలహాదారులు చాంద్‌సాహెబ్, భాష, అబ్దుల్, అబ్బాస్, అబ్దుల్ గఫూర్, రషీద్, కరీం, భాషా, బాజీ (ఆటో), జానిభాషా, రహీమ్ తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బెటాలిన్‌లో సేవాలాల్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి, ఫిబ్రవరి 15,(ప్రభాతవార్త):** బంజార జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన శ్రీ సంతు సేవాలాల్ 284వ జయంతి వేడుకలు మండలంలోని గంగారం 15వ బెటాలియన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ పాషా ముఖ్య అతిధిగా హాజరై సద్గురు సేవాలాల్ మహరాజ్ చిత్ర పటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ బంజారా కులాన్ని ప్రపంచానికే సాటి చెప్పిన మహనీయుడు శ్రీ సంతు సేవాలాల్ ఇతర కులాలకు కూడా ఆదర్శవంతంగా నిలిచారని, ఇటువంటి మహనీయుల ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలని జమీల్ పాషా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బెటాలియన్ ఎ . అంజయ్య, సహాయ దళాధిపతులు ఎం. ఉదయ్ భాస్కర్, ఎం. శ్రీనివాస రావు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓసీలలో నల్లబ్యాడ్జీలు ధరించిన నిరసన తెలిపిన ఉద్యోగులు



**సత్తుపల్లి, ఫిబ్రవరి 15,(ప్రభాతవార్త):** సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనిలో నల్లబ్యాడ్జీలు ధరించి మేనేజర్ శ్రీనివాస్‌కు మెమోరాండాన్ని అందజేశారు. భూపాలపల్లి ఫస్ట్ షిఫ్ట్‌లో భూపాలపల్లి కేటీకే ఓసిపి – 3 అండర్ గ్రౌండ్ మైన్ గనిలో దురదృష్ట వశాత్తు జరిగిన ప్రమాదానికి ముగ్గురు మైనింగ్ సూపర్ వైజర్‌లను బాధితులుగా చేస్తూ ఆర్థికంగా నష్టం చేయడమే కాకుండా, వారి హోదాను తగ్గిస్తూ, ఇంక్రిమెంట్‌లు తగ్గించి అక్కడ షార్ట్‌ఫైన్‌గా పనిచేస్తున్న ప్రకాష్‌ను ఏకంగా డిస్‌మిష్ చేయడాన్ని నిరశిస్తూ మైనింగ్ సూపర్ వైజర్‌లు నల్ల బ్యాడ్జీలు ధరించి బుధవారం నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మైనింగ్ సిబ్బంది నాగ ప్రకాష్, నాగేశ్వరరావు, నర్సింహారావు, సూర్యప్రకాష్, శ్రీధర్, శ్రీనివాస్, అశోక్, బాలు, సురేష్‌లు తదితరులు మేనేజర్‌కు వినతిపత్రం అంజేయడం జరిగింది.




## నెలాఖరు నాటికి ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి



**తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** మండలంలోని గ్రామపం చాయితీలలో మార్చి నెలాఖరు నాటికి ఇంటి పన్ను లక్ష్యాలను చేధించాలని ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి పంచాయితీ కార్యద ర్శులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శు లకు, ఉపాధి హామి సిబ్బందికి నిర్వహించిన వేరు వేరు సమీక్షా సమా వేశాల్లో మాట్లాడుతూ మండలంలో కొత్త వెంకటగిరి గ్రామపంచాయితీ ఇంటి పన్ను వసూళ్ళు వంద శాతం పూర్తయిందని, మూడు, నాలుగు పంచాయతీలు మినహా 72 శాతం నమోదైందని నెలాఖరు నాటికి లక్ష్యాలకనుగుణంగా పంచాయితీ కార్యదర్శులు ఇంటి పన్నులు వసూలు చేసి ఆదర్శ పంచాయితీగా తీర్చిదిద్దడంలో కృషిచేయాలని కోరారు. అలాగే గ్రామాల్లో కూలీలకు పనులు లేవని, ఉపాధి హామి పథకం క్రింద కూలీలకు పనులు కల్పించి వారికి కనీస వేతనం అందేలా పనులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ కోటయ్య, ఈసి నజీర్‌తో పాటు పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం



**తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** మండల పరిధిలోని కుర్నవల్లిలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, కుర్నవల్లి సర్పంచ్ అయిలూరి లక్ష్మీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శీలం శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ పోతురాజు వెంకటయ్య, శివారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్షిక ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం



**కల్లూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 19వ తేదీ వరకు వార్షిక ప్రాక్టికల్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం నిర్వహించబడుతున్నాయి. బుధవారం ఉదయం గం. 9.00ల నుండి గం. 12.00ల వరకు మొదటి బ్యాచ్‌కి వృక్షశాస్త్ర ప్రయోగ పరీక్షలు, మధ్యాహ్నం గం. 2.00ల నుండి గం.5.00ల వరకు రెండవ బ్యాచ్‌కి ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్నారు. బుధవారం జరిగిన పరీక్షకు మొత్తం విద్యార్థులు 44 మందికి గాను 43 మంది విద్యార్థులు హాజరయ్యారు.

# మండలంలో పర్యటించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ముదిగొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నాయకుడు మధిర శాసన సభ్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా సువార్ణపురం గ్రామంలో ఉప సర్పంచ్ తోట దర్మారావు కుమారుల పంచే కట్టు కార్యక్రమానికి హాజరై చిరంజీవిలను ఆశీర్వదించారు. ఇటీవల వివాహం అయిన ముదిగొండ గ్రామ కాంగ్రెస్ శాఖ అద్యక్షుడు మందరపు శ్రీనివాసరావు కుమారుడి నూతన వదూవరులను ఆశీర్వదించారు. అయ్యగారిపల్లి గ్రామంలో మరణించిన ఇలవల వెంకటరెడ్డి పార్ధివదేహానిఇక నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. జిల్లా మైనార్టీ సెల్



ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్ తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన పోతురాజు భారతమ్మ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. వల్లబి గ్రామంలో ఇటీవల మరణించిన బిచ్చాల పెద్ద నర్సింహాం దశదిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన ఇటీవ మరణించిన కొండా రాములు చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవింద్రం, బుల్లేట్ బాబుర ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు పళ్ళపాటి కృష్ణ, జోన్ ఇన్‌చార్జీ మల్లెల అజయ్, జెట్టి వినోద్, చిమసర్తి ఎల్లయ్య, ఏలూరి భాస్కర్, పీల్లోట్ల రాఘవ, మాధవరావు, తదతరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**ముదిగొండ, ప్రభాతవార్త**

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన సురపల్లి మణెమ్మ, ఇటీవల రోడ్ యాక్సిడెంట్‌లో మరణించడం జరిగింది. ఈమెకు ఎల్ఎస్‌సి ఎస్ ముదిగొండ సొసైటీలో అప్పు ఉండటం వలన వారికి పీఎఐఎస్ ఇన్సూరెన్స్ రూ. లక్ష చెక్కును వారి కుమారుదు అయిన సురపల్లి గోపికి సంఘం అధ్యక్షులు తుపాకుల యలకొండ స్వామి చేతుల మీదుగా అందజేవారు. ఈ కార్యక్రమలో సంగం ఉపాద్యక్షులు బట్టు పురుషోత్తం, సంఘం సెక్రటరీ వెంకటరత్నం, సొసైటీ సిబ్బంది



తదితరులు పాల్గొన్నారు.

# పాలేరులో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే :రాయల

**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :**

ఎవరెన్ని ఎత్తులు వేసిన పాలేరు నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని ఆ పార్టీ పాలేరు నియోజకవర్గ నాయకులు రాయల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని సుబ్లేడు గ్రామంలో బుధవారం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ సందేశాలను గడప గడపకు చేరేలా కాంగ్రెష్ కార్యకర్తలతో కలిసి ఇంటింటింకి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోఇక వచ్చి తొమ్మిదేళ్ళు కావస్తున్న అభివృద్ధి గురించి పట్టించుకోలేదని విమర్శించారు. పాలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు. పాఠశాలలు, సంక్షమ్ర హాస్టళ్ళు, ఆస్పత్రులు నిర్మించి ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం, నాణ్యమైన విద్యను అందించిందన్నారు. స్వర్గీయ రముఖ్యమంత్రి డా॥



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయాంలో ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను తీసుకొచ్చి పేదల కుటుంబాల్లో వెలుగులు నింపారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్న పాలేరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్, మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, మాజీ సర్పంచ్ భూక్యా వీరన్న, ఎన్ఎస్‌యుఐ నాయకులు పిడమర్తి రాజేష్, గుగులోత్ మోహన్, ఎంపీటీసీ ఎస్సీ సెల్ మండల నాయకులు లంజపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ హాచ్చ, మండల కిసాన్, కాంగ్రెష్ నాయకులు బాజా సత్యనారాయణ, పోట్ల కిరణ్, శ్రీను, భరత్, ఉపేందర్, వేణు, నాగుల్‌మీరా, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న క్షేత్రంలో కేసీఆర్ ప్రత్యేక పూజలు

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి సిఎం కేసీఆర్ బుధవారం 11.20 ప్రాంతంలో జేఎన్‌టియు హెలిప్యాడ్ వద్ద చేరుకుని అక్కడి నుండి ప్రత్యేక





బస్ ద్వారా కొండపైకి చేరుకున్నారు. సిఎం కేసీఆర్ రాక సందర్భంగా కొండగట్టు ఆలయంలో అర్చకులు, వేద పండితులు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపిన అనంతరం శ్రీస్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన సన్మానం జరిపారు. కాగా సిఎం కేసీఆర్ ప్రగతి భవన్ నుండి కొండగట్టు చేరుకోగానే మొదట హెలిప్యాడ్ వద్ద రాష్ట్రమంత్రులు ఇంద్ర కరణ్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ సిఎంకు స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, జడ్పి చైర్మన్ వసంత, ప్రభుత్వ విప్ భాను ప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఎమ్మెల్సీ రమణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బాల్క సుమన్, జీవన్ రెడ్డి, సిఎంఒ కార్యదర్శి స్మీత సబర్వాల్, ప్రత్యేక కార్యదర్శి భూపాల్ రెడ్డి, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్



కుమార్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, అదనపు కలెక్టర్లు మంద మకరంద్, బిఎస్ లత, ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, ఆర్కిటెక్ట్ ఆనంద సాయి లు పాల్గొన్నారు.




## పదిలో 95శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**

జిల్లాలో పదవ తరగతి పరీక్షల నందు 95శాతం విద్యార్దులు ఉత్తీర్ణతను సాధించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.సోమశేఖరశర్మ వెల్లడించారు. ఇందు కోసం విద్యార్దులను ఉపాధ్యాయులు సంసిద్దం చేయాలని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపలి్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పదవ తరగతి విద్యార్దులకు స్నాక్స్‌గా అరటి పండ్లను ఆయన పంపిణీ చేసారు. పాఠశాల తరగతి గదులలో విద్యార్దులకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను భోదించే పద్దతిని పరిశీలి ంచారు. ఇక్కడి పాఠశాల ఆవరణలో విద్యార్దినులకు కరాటే నేర్పుతున్న తీరును ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం స్దానిక విలేకరులతో డిఇవో ఇ.సోమశేఖరశర్మ మాట్లాడుతూ జిల్లాలోని 213 ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్దుల కోసం నేటి నుంచి స్నాక్స్‌ను అందచేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందుకు గాను ప్రభుత్వం రూ.36 లక్షలు నిధులను మంజూర్ చేసిందని ఆయన చెప్పారు. ఈరోజు కూసుమంచి, తల్లంపాడు, మల్లేపల్లి, బోదుబండ, నేలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి పరిశీలించినట్లు ఆయన చెప్పారు. నేలకొండపలి్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల టాయ్‌లెట్ సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో రవికుమార్, నేలకొండపల్లి ఎంఇవో బి.రాములు, స్దానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ లక్ష్మీ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళలో నివసించని లబ్దిదారుల ఇళ్ళను క్యాన్సిల్ చేస్తాం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను లబ్దిగా పొందిన లబ్దిదారులు సదరు ఇళ్ళల్లో నివాసం లేకపోయినట్లయితే వారికి నోటీసులు ఇచ్చి క్యాన్సిల్ చేస్తామని

నేలకొండపలి్ల మండల తహసీల్దార్ దార ప్రసాదు వెల్లడించారు. బుధవారం రాజేశ్వరపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సభ జరిగింది. ఈ గ్రామ సభలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఆర్ఐ మాధవి, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య, ఎంపిటిసి మెంబర్ జటంగి చంద్రమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా..

## జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు

## ఆందోళన అవసరమే లేదు

## మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హామీ



ఖమ్మం, ఫిబ్రవరి 51, ప్రభాతవార్త : జర్నలిస్టులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నానని, ఆ మాటను నిలబెట్టుకుంటానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, కేబుల్ ఛానళ్ళకు చెందిన జర్నలిస్టులు టీయు డబ్ల్యుజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సారథ్యంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను బుధవారం కలిసి జర్న లిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టులలో సగం మందికి పైగా రెవిన్యూ సర్వే జరిగిందని, మిగిలిన చిన్న, మధ్యతరహా పత్రికలు, కేబుల్ ఛానల్స్, అదే విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన డెస్క్ జర్నలిస్టులు ఖమ్మంలో విధులు నిర్వహిస్తూ, జిల్లా కేంద్రంలోనే నివాసం ఉంటున్నందున వారికి ఇండ్ల స్థలాలు ఖమ్మంలోనే వర్తిం పచేయాలని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కోరారు. దీనికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పందిస్తూ ఎవ్వరూ కూడా ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని, మీకిచ్చిన మాటను నిలు పుకుంటానని, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీని పటిష్టంగా అమలు పరుస్తానని మరోమారు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు, డీపీఆర్వోకు తెలియజేసి సమస్యను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా యూని యన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.... జర్నలిస్టులు సమన్వయం పాటించా లని, ఎవ్వరూ కూడా ఆందోళన చెం దాల్సిన అవసరం లేదని, మంత్రి ఇచ్చిన హామీని నిలుపుకుంటారన్న విశ్వాసం ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. ఖమ్మం నిండు బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ అమలు జరుగుతుందని, ఎవ్వరు కూడా ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు, (ఐజేయు) వెన్నెబోయిన సాంబశివరావు, జిల్లా అధ్యక్షులు టీవీస్ చక్రవర్తి, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రమేష్‌బాబు, కొరకొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు జానీపాషా, కొత్త యాకేష్, తిరుపతిరావు, ప్రెస్‌క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్ష/లు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి జీవన్‌రెడ్డి, మహిళా ప్రతినిధి వంగూరి ఈశ్వరి, నాయకులు వనం నాగయ్య, పానకాల రావు, వెంకటరమణ, ఉత్కంఠం శ్రీనివాస్, యాదగిరి, సంతోషన, మోహన్, వెంకటకృష్ణ, పురుషోత్తం, శ్రీనివాస్, వేణుగోపాల్, ఖాశీం, ప్రభాకర్‌రెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి స్వయంగా కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

### ఇంటింటికి మోటార్ సైకిల్ పై స్వయంగా వెళ్ళి అందజేసిన మంత్రి

### 2రోజుల పాటు 202 చెక్కులు గాను

### రూ. 2కోట్లు విలువైన చెక్కులు పంపిణీ

### తొలిరోజు 98చెక్కులు, చివరి రోజు 104 చెక్కులు పంపిణీ

### తమ ఇంటికి చెక్కును ఇవ్వడం పట్ల మంత్రి పువ్వాడకు కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంజూరైన 202 కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కును ఆయా డివిజన్‌లోని లబ్దిదారుల కుటుంబాలకు 2రోజుల పాటు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చెక్కులను స్వయంగా మోటార్ సైకిల్‌పై వెళ్ళి పంపిణీ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో మంజూరైన 202 చెక్కులను 2రోజుల పాటు పంపిణీ చేయాలనే నిర్ణయం మేరకు మంగళవారం 98, బుధవారం 104చెక్కులను వాడ వాడ పువ్వాడ పంపిణీ చేశారు. తొలిరోజు ఉదయం 2వ టౌన్ , 3వ టౌన్ నందు మొత్తం 98చెక్కులను గాను రూ. 98లక్షలు, నేడు వన్ టౌన్, ఖానాపురం, అల్లిపురం, ప్రాంతాలలో 104 చెక్కులు మొత్తం 202 చెక్కులకు గాను రూ. 2.02కోట్లు విలువైన చెక్కులను మోటార్ సైకిల్‌పై ర్యాలీగా వెళ్ళి లబ్దిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఆయా లబ్దిదారులకు మంజూరైన రూ. లక్ష చెక్కుతో పాటు చీర, పండ్లు అంజేదేశారు. దీంతో లబ్దిదారులు తమ వద్దకే మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్వయంగా చెక్కును ఇవ్వడం పట్ల మంత్రి పువ్వాడకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు బుధవారం నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లాలో మొత్తం 61 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం జరిగిన పరీక్షలకు 27 కేంద్రాలను ఏర్పాటు చేయగా జనరల్‌లో 975 మంది, ఒకేషనల్‌లో 1399 మంది కలిపి మొత్తం 2374 మంది పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 2067 మంది హాజరయ్యారు. 307 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 27 కేంద్రాలను కేటాయించగా జనరల్‌లో 727 మంది, ఒకేష నల్‌లో 1197 మంది కలిపి 1924 మంది పరీక్ష రాయాల్సి ఉండగా జనరల్‌లో 614 మం ది, ఒకేషనల్‌లో 1092 మంది కలిపి 1706 మంది హాజరు కాగా, 218 మంది గైర్హాజర య్యారు. పరీక్షా కేంద్రాల ను జిల్లా ఇంటర్మీడియట్ అధికా రిణి సులోచనరాణి తనిఖీ చేశారు.

# సమీకృత మార్కెట్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి



### - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త: సమీకృత మార్కెట్ల నిర్మాణం సగం పనులు కాదు... నూరుశాతం పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై మున్సిపల్ ఛైర్మన్లు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులు, డీఈలు, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పనులు ఎందుకు జరగడం లేదని, భయం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి ఎందుకు తాత్సారం చేస్తున్నారని పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాస్‌ని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌తో ఏం సమస్య ఉందని, ఎందుకు పనులు జరగడం లేదని, ఆసక్తి ఎందుకు తగ్గిందని, ఎందుకు చలనం లేకుండా పోయిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లతో పనులు చేపించుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్లదని, ఎందుకు చేపించుకోలేకపోతున్నారని, ఎన్ని రోజులు పనులు సాగదీస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వారాల నుంచి పనులు జరగడం లేదని కారణాలు చెప్పొద్దని పనులు జరగాలని చెప్పారు. సమస్యలుంటే తన దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు. సమీకృత మార్కెట్ల నిర్మాణం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని చెప్పారు. మున్సిపాలిటీల్లో సమీకృత మార్కెట్లు నిర్మాణం అత్యంత ప్రధానమని అన్నారు. వైకుంఠధామాలకు రహదారి, విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్డి సౌకర్యాలుండాలని చెప్పారు. కొత్తగూడెంలో 15, ఇల్లెందులో 10, మణుగూరులో 10, పాల్వంచలో 5 తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సి ఉందని, రానున్న 15 రోజుల్లో పూర్తి చేయాలని, గుర్తించినవి కూడా ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ ఛైర్మన్ సీతాలక్ష్మీ, పాల్వంచ ప్రత్యేక అధికారి డాక్టర్ పురంధర్, పాల్వంచ, ఇల్లెందు మున్సిపల్ కమిషనర్లు శ్రీకాంత్, అంకుషావలి, పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాస్, కొత్తగూడెం తహసీల్దార్ రామకృష్ణ, మున్సిపల్ డీఈలు, ఏఈలో, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## నూరుశాతం ఫలితాల సాధనకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

### - విద్యార్థి ఫెయిల్ అయితే అది టీచర్ ఫెయిల్యూర్‌గానే పరిగణించాలి

### - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త: పదవ తరగతి ఫలితాల్లో నూ రుశాతం ఫ లితాల సాధన కోసం విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలు, యూడైస్ ప్లస్, ఆధార్ నమోదు, మన ఊరు మనబడి తదితర అంశాలపై అధికారులతో ఆయన సమీక్షించారు. విద్యార్థి పరీక్షలో ఫెయిల్ అయితే అది టీచర్ ఫెయిల్యూర్‌గానే పరిగణించాలని స్పష్టం చేశారు. ఈ ఏడాది పదవ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించాలన్నారు. గత ఏడాది ఫలితాలను బేరీజు వేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని ఎంఈవోలను ఆదేశించారు. జిల్లాలో 334 పాఠశాలలకు చెందిన 6074 మంది బాలురు, 6416 మంది బాలికలు మొత్తం 12,490 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారన్నారు. ఏప్రిల్ 3 నుంచి 13వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అల్పాహారం అందించేందుకు రూ.20 లక్షలు మంజూరు చేశారని, విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. గత ఏడాది తక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలల హెచ్ఎంలు ఛాలెంజ్‌గా తీసుకొని ఈ ఏడాది నూటికి నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని చెప్పారు. పదవ తరగతి పరీక్షల్లో జిల్లా టాప్‌లో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఈవో ప్రసాద్, ఎంఈవోలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

